సమగ్ర కథనాలు, ఈ పేపర్ కోసం స్కాన్ చేయండి

శనివారం
FRIDAY
30.11.2024
సంచిక: 102
సంపుటి: 16
వెల రూ.6.00
పేజీలు: 8
PAGES: 8
హైదరాబాద్
HYDERABAD

ఋషి

ధర్మం కోసం అక్షర తపస్సు తెలుగు దినపత్రిక

శ్రీకృష్ణుడి మాట

సగటు జీవిగా నువ్వేం చేసినా అది శ్రీకృష్ణుడినైన నా ప్రకారమే. నేను నీలో ఎల్లప్పుడూ ఉంటాను.

ముహూర్తం

శనివారం శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు కార్తీక మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:33 సూర్యాస్తమయం - సా. 5:36 తిథిజి చతుర్దశి ఉ. 10:28 వరకు సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం విశాఖ మ. 12:25 వరకు యోగం అతిగండ సా. 4:38 వరకు కరణం శకుని ఉ. 10:28 వరకు చతుష్పాద రా. 11:11 వరకు వర్జ్యం సా. 4:52 నుండి సా. 6:36 వరకు దుర్ముహూర్తం ఉ. 8:02 నుండి ఉ. 8:46 వరకు రాహుకాలం ఉ. 9:19 నుండి ఉ. 10:42 వరకు యమగండం మ. 1:27 నుండి మ. 2:50 వరకు గుళికాకాలం ఉ. 6:33 నుండి ఉ. 7:56 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:57 నుండి తె. 5:45 వరకు అమృత ఘడియలు తె. 3:12 నుండి తె. 4:55 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:42 నుండి మ. 12:26 వరకు
గమనిక: "o" అనగా మరుసటి రోజున

Published From HYDERABAD || www.rhushinews.com facebook: rhushinews twitter: rhushinews instagram: rhushinews

ముస్లింల ఓటు హక్కు రద్దు చేయాలి

విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం మఠాధిపతి కుమార చంద్రశేఖరనాథ స్వామీజీ

2

కష్టపడే రైతులకే బోనస్ ఫలితం

రైతుబంధు కంటే బోనస్సే ఇవ్వాలని రైతుల అభిప్రాయం

అన్నదాతలు అంటే దానం చేసే జాతి

వాతావరణానికి అనుగుణంగా పంటలు పండించాలి

రైతు పండుగ వేదికలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2

లగచర్ల భూసేకరణ నిలిపివేత

శుక్రవారం ప్రకటన విడుదల

2

న్యాల్కల్‌లో 7.9 డిగ్రీలు

పెరిగిన చలి తీవ్రత

2

SAVE HINDU

బంగ్లా హిందువులకు మద్దతుగా

వీహెచ్‌పీ మానవహారం!

- దేశవ్యాప్త నిరసనలకు పిలుపు
- చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుపై ఆగ్రహం
- ఆయనను వెంటనే విడుదల చేయాలి
- ఇస్లామిక్ మతోన్మాదులను శిక్షించాలి
- జాతీయ అధికార ప్రతినిధి రావినూతల

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను నిరసిస్తూ మానవహారాన్ని చేపట్టాలని విశ్వహిందూ పరిషత్తు నిర్ణయించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా మానవహారాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చింది. 'ప్రపంచ సమాజం, భారత ప్రభుత్వం చేసిన సూచనలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. హిందువులు రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోని బంగ్లాదేశ్ ప్రభుత్వం.. హిందూ సమాజాన్ని మేల్కొల్పిన చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభును అరెస్టు చేసింది. బెయిల్ కూడా తిరస్కరణకు గురైంది. ఆయన అరెస్టును ఖండిస్తున్నాం. చిన్మయ్‌ను వెంటనే విడుదల చేయాలి. బంగ్లాదేశ్ చర్యలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించాం. దీనిలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని ఆబిడ్స్ జీపీవో సర్కిల్ వద్ద ఉదయం 10 గంటలకు నిరసన తరువాయి 2 వ పేజీలో...

గౌలిగుడ బాలమైసమ్మ ఆలయంలో చోరీ

అమ్మవారి కిరీటం, మెడలో హారం దొంగతనం

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): తెలంగాణలో ఆలయాలపై దాడులు, ఆలయాల్లో దొంగతనాలు ఆగడం లేదు. వరుసపెట్టి ఆలయాలను ధ్వంసం చేస్తున్న ఘటనలు చేస్తుండగా.. తాజాగా హైదరాబాద్‌లోని గౌలిగూడ బాలమైసమ్మ ఆలయంలో చోరీ జరిగింది. అమ్మవారి కిరీటం, మెడలో హారాన్ని దొంగిలించారు. భక్తులు గుడికి వెళ్లి చూసేసరికి కిరీటం, హారం కనిపించలేదు. దీంతో ఆలయ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లగా.. చోరీకి గురైందని గుర్తించారు. వెంటనే అఫ్జల్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు 303 కింద చోరీ కేసు నమోదు చేశారు. ఆలయ ఆవరణలో సీసీటీవీ దృశ్యాలు సేకరించామని, వాటిని పరిశీలిస్తున్నామని ఈస్ట్ జోన్ డీసీపీ జూలస్వామి పేర్కొన్నారు.

రాష్ట్ర సాధనలో సిద్దిపేట కీలకం

సిద్దిపేట దీక్షాదివస్‌లో హరీశ్ రావు

2

చర్లపల్లి రైల్వే స్టేషన్ రెడీ

రూ.428 కోట్లతో స్టేషన్ అభివృద్ధి

19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు

నేడు ప్రారంభించనున్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

నేటి నుంచే ప్రయాణికులకు అందుబాటులోకి

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ.428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను నేడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రారంభించనున్నారు. దీంతో నేటి నుంచే ఇది ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు తోడు.. మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. వాస్తవానికి ప్రధాని మోదీ దీన్ని ప్రారంభిస్తారని మొదట్లో చెప్పారు. కానీ.. ఇప్పుడు రైల్వే మంత్రి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు.ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, తరువాయి 2 వ పేజీలో...

దీక్షాదివస్ సక్సెస్

రాష్ట్రమంతా బీఆర్ఎస్ కార్యక్రమాలు.. కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ నిర్వహించాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులబీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు.

2

ఋషి దినపత్రిక కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా పనిచేయుటకు మండలాల వారీగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్న యువకులు 9666711515 నంబర్‌కు వాట్సాప్ ద్వారా,
rhushinews@gmail.com
మెయిల్‌కు బయో డేటా పంపగలరు.

దీక్షాదివస్ సక్సెస్

రాష్ట్రమంతా బీఆర్ఎస్ కార్యక్రమాలు

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ నిర్వహించాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ చేపట్టారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరిగింది. మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరిగాయి. జనగామ జిల్లాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు.

కేసీఆర్ నిబద్ధతవల్లే రాష్ట్రం: హరీశ్

కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ గారు తెగించిన రోజు నవంబర్ 9 అని చెప్పారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సంద ర్భమన్నారు. ఇన్నేండ్లు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా తన ముందు కదలాడుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ, కేసీఆర్ ఉద్యమ ఫలితం తెలంగాణ అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "తెలంగాణ వచ్చు డో.. కేసీఆర్ సచ్చుడో" అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ గారు తెగించిన రోజు నేడు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భం. ఇన్నేళ్ళు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా నా ముందు కదలాడుతూనే ఉ న్నాయి. కేసీఆర్ గారి చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైంది. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గారు తన 1996-2012' పుస్తకంలో కెసిఆర్ గారి నిబద్ధత గురించి ఇలా ప్రస్తావించారు. కేంద్ర మంత్రిగా మీకు ఏ శాఖ కేటాయించాలి అని అడిగినప్పుడు కేసీఆర్ గారు ఇచ్చిన సమాధానం.. "ప్రణబ్‌జీ, నా లక్ష్యం మీకు తెలుసు. నాకు ప్రత్యేక తెలంగాణ కావాలి. మీరు నాకు ఏ శాఖను కేటాయించారనేది ముఖ్యం కాదు. మీరేది కేటాయించినా నాకు సమ్మతమే. కానీ దయచేసి తెలంగాణను ఇవ్వండి." ఇదీ కేసీఆర్ అంటే. ఇదీ ఆయన కమిట్మెంట్. కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ. కెసిఆర్ ఉ ద్యమ ఫలితం తెలంగాణ. జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

చర్లపల్లి రైల్వే స్టేషన్ రెడీ

మొదటి పేజీ తరువాయి

సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 428 కోట్లతో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా భవనం, సౌందర్య వంతమైన ముఖ్య ద్వారం నిర్మించారు. ఈ స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లు, లేడీస్ వెయిటింగ్ హాల్, పురు షుల వెయిటింగ్ హాల్, ఎగువ తరగతి వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్, మొదటి అంతస్తులో కేఫ్టేరియా, రెస్టారెంట్, స్త్రీలు, పురుషుల కోసం విశ్రాంతి గదులు ఉంటాయి. స్టేషన్ ముఖద్వారానికి అత్యాధునిక లైటింగ్వ్యవస్థ ఏర్పాటు చేశారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యం లో.. రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లును నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12 రైళ్లు ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సిద్ధం అవుతున్నారు.

ముస్లింల ఓటు హక్కు రద్దు చేయాలి

విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం

మఠాధిపతి కుమార చంద్రశేఖరనాథ స్వామీజీ

న్యూఢిల్లీ, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ముస్లింలకు ఓటు హక్కు వద్దని... వారి ఓటు హక్కును రద్దు చేయాలంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కర్ణాటకలోని విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం మఠాధిపతి కుమార చంద్రశేఖరనాథ స్వామీజీపై పోలీసులు కేసు నమోదు చేశారు. గత మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ముస్లింలకు ఓటు లేకుండా చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. కనిపించిన భూములన్నీ తమవేనని వక్ఫ్ బోర్డు లాక్కోవడం ధర్మం కాదని చెప్పారు. మరోవైపు తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో చంద్రశేఖర స్వామీజీ క్షమాపణలు చెప్పారు. ముస్లింలు కూడా దేశ పౌరులేనని, ఓటు వేసే హక్కు వారికి ఉందని అన్నారు. అయితే ముస్లింలపై స్వామీజీ చేసిన వ్యాఖ్యలపై ఒక సామాజిక కార్యకర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

లగచర్ల భూసేకరణ నిలిపివేత

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): గిరిజన, దళిత పేద రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో రేవంత్ రెడ్డి సర్కార్ దిగొచ్చింది. లగచర్ల భూసేకరణను నిలిపివేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటనను ముందుగా పసిగట్టలేకపోవడం నిఘా వైఫల్యమేనన్న విమర్శలు వెల్లువెత్తాయి. లగచర్ల ఘటన అనంతరం అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నది. అర్ధరాత్రి వేళ రేవంత్ సర్కార్ అండతో పోలీసులు చేసిన దమనకాండతో రాష్ట్రం అట్టుడికింది. దీంతో బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. వారిని జాతీయ మానవ హక్కుల కమిషన్ దగ్గర వరకూ తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఆర్సీ దీనిపై విచారణ కూడా చేపట్టింది. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం.

రాష్ట్ర సాధనలో సిద్దిపేట కీలకం

ఉద్యమంలో పాల్గొంటే స్వాతంత్ర్యంలో పాల్గొన్నట్టే: దీక్షాదివస్‌లో హరీశ్

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిద్దిపేటలో దీక్ష చేయని మనిషే లేడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఉద్యమాల కోట దుబ్బాక, గజ్వేల్‌లోనూ దీక్ష చేశారని అన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన దీక్షా దివాస్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో పాటు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి హరీశ్‌రావు పాలాభిషేకం చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మన భాగస్వామ్యం.. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంత గొప్పదని చెప్పారు. రేవంత్ ఏనాడైనా జై తెలంగాణ అన్నాడా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఒక్క ఉద్యమ కేసైనా ఉన్నదా అని అడిగారు. తమ మీద వందల కేసులు నమోదు చేశారని తెలిపారు. ఇచ్చిన తెలంగాణ ప్రకటనను కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకున్నప్పుడు ఉద్యమం ఉ వ్వెత్తున మొదలైందని.. అప్పుడు ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని తెలంగాణ ప్రజలు డిమాండ్ చేశారని గుర్తుచేశారు. అప్పుడు రాజీనామా చేయకుండా రేవంత్ రెడ్డి పారిపోయిండని విమర్శించారు. ఇప్పటి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా రాజీనామా చేయలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఉద్యమ కేసులు లేవు కానీ.. ఓటుకు నోటు కేసు మాత్రం నమోదైందని హరీశ్‌రావు అ న్నారు. అలాంటి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారా అని మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ రెడ్డిపై మరకలు వెంటాడుతూనే ఉంటాయని అన్నారు.

న్యాల్కల్‌లో 7.9 డిగ్రీలు

పెరిగిన చలి తీవ్రత

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉ ష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహీర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 8.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 9.4 డిగ్రీలు, మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.5 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

వీహెచ్‌పీ మానవహారం

మొదటి పేజీ తరువాయి

మానవహారాన్ని ప్రదర్శిస్తాం' అని వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్ తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని బంగ్లాదేశ్‌లోని హిందువుల రక్షణ కోసం అండగా నిలబడాలని కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు వెంటనే ఆపాలని, చిన్మోయ్ కృష్ణదాస్ ప్రభుజీని వెంటనే విడుదల చేయాలని, ఇస్లామిక్ మతోన్మాద శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హిందువులు పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు.

అక్రమ అరెస్టులను ఆపాలి: సుభాష్ చందర్

విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఆపాలని విశ్వహిందూ పరిషత్తు తెలంగాణ రాష్ట్ర దర్మప్రసార్ సహ ప్రముఖ్ మధురనేని సుభాష్ చందర్ అన్నారు. బంగ్లా దేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసాత్మకమైన దాడులకు వ్యతిరేకంగా హైదరా బాద్‌లో శాంతియుతంగా నిర్వహించే కార్యక్రమానికి వెళ్లకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా వీహెచ్‌పీ కార్యకర్తలను అరెస్టు చేయడం ఏంటని మండిపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి వెళ్లకుండా ఒక రోజు ముందుగానే (శనివారం) అరెస్టు చేయటం ఏమిటని నిలదీశారు. ప్రతి హిందూవు ఐక్యమత్యంగా ఉండాలని, బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా శనివారం నిర్వహించే మానవహారానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

చిన్మయ్‌కు అండగా ఉంటాం: ఇస్కాన్

బంగ్లాదేశ్‌లో చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. చిన్మయ్ అరెస్టుతో సంబంధం లేదని తాము ప్రకటించినట్లు వస్తున్న వార్తలను ఇస్కాన్ ఖండించింది. చిన్మయ్ కృష్ణదాస్‌కు తాము అండగా ఉంటామని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌లోని హిందువుల హక్కులను కాపాడడానికి ఇస్కాన్ నిరంతరం కృషి చేస్తుందని తేల్చిచెప్పింది. హిందువులు, వారి ప్రార్థనా స్థలాలను రక్షించాలని శాంతియుత నిరసన లకు పిలుపునిచ్చిన చిన్మయ్ కృష్ణదాస్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపిం ది. చిన్మయ్‌ను వెంటనే విడుదల చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మని వెల్లడించింది. బంగ్లాదేశ్‌లోని ఇస్కాన్‌ను లక్ష్యంగా చేసుకొని కొందరు కల్పిత ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించింది. తమ సంస్థను అప్రతిష్ఠపాలు చేయడానికి ఈ ప్రచారాలు చేస్తున్నట్లుందని సంస్థ ప్రధాన కార్యదర్శి చారు చంద్రదాస్ మండిపడ్డారు. చిన్మయ్ కృష్ణదాస్ ప్రవర్తన కారణంగా ఇస్కాన్‌లోని అన్ని బాధ్యతల నుంచి అతడిని తొలగించామని ఆయన చేసే నిరసనలతో తమకు ఎటువంటి సంబంధం లేదని చారు చంద్రదాస్ ప్రకటించినట్లుగా వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

కష్టపడే రైతులకే బోనస్ ఫలితం

- **రైతుబంధు కంటే బోనస్సే ఇవ్వాలని రైతుల అభిప్రాయం**
- **అన్నదాతలు అంటే దానం చేసే జాతి**
- **రైతు పండుగలో తుమ్మల నాగేశ్వరరావు**

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): రైతులంటే అందరికీ దానం చేసే జాతి అని, వాతావరణానికి అనుగుణంగా అన్నదాతలు పంటలు పండించాలని మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ వేదికగా మంత్రి తుమ్మల మాట్లాడా రు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మహ బూబ్‌నగర్‌కు జీవనాడిగా అభివర్ణించారు. పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు ఉ ందని, ఇకపై పాలమూరుకు వేరే ప్రాంతాల నుంచి వలసలు రావాలని కోరారు. ఇక్కడి నుంచి వెళ్లకూడదన్న ఆయన, రైతులకు ఎన్ని బాధలున్నాయో.. ప్రభుత్వానికి అన్ని సమ స్యలున్నాయని పేర్కొన్నారు. వచ్చే నాలుగేళ్లలో మహబూబ్‌నగర్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ప్రణాళిక రూపొందించాల్సి ఉందని, రాష్ట్రానికి పెట్టుబడి పెట్టే జిల్లా మహబూబ్‌నగర్ కావాల ని ఆకాంక్షించారు. బోనస్ తీసుకున్న రైతులు ఆనందంగా ఉన్నారన్న మంత్రి, బోనస్ వల్ల రైతుకు రూ.12 వేల నుంచి రూ.15వేలు వస్తున్నాయని స్పష్టంచేశారు. బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుందని, రైతుబంధు కంటే బోనస్ బాగుందని కొందరు రైతులు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఒకానొక సందర్భంలో రైతుబంధు కాదు, బోనస్ ఇవ్వాలని రైతులు అంటున్నారని పలికారు. రైతుల అనుభవాల ప్రకారం నిర్ణ యాలు తీసుకుంటామన్న ఆయన, రైతుకు మే లు చేసే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొ న్నారు. అన్నదాతలు తమకు ఏ పథకం మంచిదో చెబితే, ఆ స్కీములనే కొనసాగి స్తామని అన్నారు. అన్నీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పమన్న తుమ్మల, అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని రైతులను ఆశలు పల్లకిలో ఊరేగించమని పునరుద్ఘాటించారు. న్యాయం గా, ధర్మంగా ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తు న్నాయని మంత్రి తుమ్మల తీవ్రంగా ఆరోపిం చారు. అంతకముందు జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ, సన్నబియ్యానికి బోనస్ కచ్చితంగా ఇస్తామని డిసెంబరు 7లోగా రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని, కేబినెట్ సబ్-కమిటీ రిపోర్ట్ వచ్చిన తర్వాత రైతుభరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు ఆయా పార్టీలో అంతర్గత ఆధిపత్యం కోసమో అధికారంలోకి రావాలన్న ఆత్రుతలోనో రైతాంగాన్ని బలిపెట్టవద్దని మంత్రి తీవ్రంగా ధ్వజమెత్తారు.

ములుగు జిల్లాలో కొత్త మండలం

మంత్రి సీతక్క చొరవతో నెరవేరిన కల

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125 జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది. కాగా నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల పరిధిలో మల్లంపల్లి, ఎండీ గౌడ్ పల్లి, పందికుంట, రాంచంద్రాపురం, కొడిశలకుంట, శివతండా, ముద్దునూరు తండా, దేవ నగర్, గుర్తూరు తండా, శ్రీనగర్ గ్రామపంచాయతీలు కొనసాగను న్నాయి. ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం ఇక్కడి ప్రజలు కొన్నేళ్లుగా ఎదురు చూస్తుండగా.. ప్రభుత్వం ఇచ్చిన జీవో తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వాస్తవానికి మల్లంపల్లిని ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నేత, దివంగత కుసుమ జగదీష్ పేరున ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. కానీ ప్రభుత్వం మల్లంపల్లి పేరుతోనే జీవో విడుదల చేయగా.. కొందరు బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే స్థానికులు మాత్రం మల్లంపల్లిని ప్రత్యేక మండలం చేయాలనే డిమాండ్ తో చేసిన పాదయాత్రలు, ధర్నాలు, నిరసనలకు ఎట్టకేలకు మోక్షం కలిగిందంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీని నెరవేర్చిన రాష్ట్ర మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

ములుగులో ఉద్రిక్తత

బీఆర్ఎస్ జెండాలు తొలగింపు

ములుగు, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడింది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరుకుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు. తెలంగాణకు అడ్డం పడ్డోళ్లకు తెలంగాణ లో చోటుంటది రాష్ట్రాన్ని సాధించిన తొలి సీఎంకి చోటు లేదా అని ప్రశ్నిస్తున్నారు.

పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. లగచర్ల ఘటన నేపథ్యంలో బొంరాస్‌పేట పోలీసులు నరేందర్ రెడ్డిపై మొత్తం మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు శుక్రవారం ఉదయం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

దామగుండం అటవీ ప్రాంతంలో కార్చిచ్చు!

భారీగా ఎగిసిపడుతున్న మంటలు

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండంలోని అటవీ ప్రాంతం లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అడవిలో మంటలు భారీగా ఎగసిపడుతు న్నాయి. అయితే మంటలకు కారణాలు తెలియరవడంలేదు. నిన్న మధ్యాహ్నం నుంచి అడవిలో మంటలను గమనిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు, అటవీ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. ఇటీవల అటవీ ప్రాంతాన్ని నేవీ రాడార్ అధికారులు మ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎంతమేర అటవీ ప్రాంతం నష్టమైంది అనే విషయాన్ని అధికారులు తేల్చాల్సి ఉంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.అటవీ ప్రాంతంలో కార్చిర్చు రేగడం ఇది ఒక్కసారే కాదు. ఇంతకు ముందు కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. కొద్ది రోజుల క్రితం నాగర్? కర్నూల్? జిల్లాలోని అమ్రాబాద్? టైగర్? రిజర్వ్?లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ మంటలు అమ్రాబాద్, దోమలపెంట రేంజ్ పరిధిలోని గ్రామానికి సమీపాన ఉన్న అడవి నుంచి కృష్ణా నదికి సమీపాన ఉన్నటువంటి వజ్రాల మడుగు, తాటి గుండాల్లో భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గుర్తించిన ఫైర్? సిబ్బంది, సహాయంతో మంటలను అదుపు చేశారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు.. ప్రయాణికులకు గాయాలు

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): జాతీయ రహదారి 161పై ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్‌పల్లి దగ్గర శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే బస్సు బ్రిడ్జి రెయిలింగ్ పైకి ఎక్కి ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం అందిన వెంటన పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. గాయపడిన ప్రయాణికులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ప్రయాణికులను వేరే బస్సుల్లో వారి గమ్య స్థానాలకు చేర్చారు.

పెద్దపులి దాడిలో మహిళ మృతి

ఆసిఫాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధువులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు వెల్లడించారు. గత ఆదివారం కూడా మండలంలోని దాబా, బండకాస గ్రామంలో కోర్ డోబ్రాలొద్ది ప్రాంతంలో ఆవుల మందపై పులిదాడి చేసింది. ఈ దాడిలో ఒకఆవు మృతిచెందగా మరో 2ఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బండకాస గ్రామానికి చెందిన పశువుల కాపరి సోయం బాబురావు ఆదివారం మధ్యాహ్నం గ్రామసమీపం లో పశువులను మేతకు తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం పులి పశువుల మందపై దాడిచేసింది. పశువుల కాపరి పులిని చూసి భయందోళనకు గురై గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమా చారం అందించారు. అనంతరం వారు వచ్చి ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. పులి పశువుల మందైప దాడి చేయడంతో సమీపప్రాంతాల గిరిజన రైతులు భయాందోళకు గురవుతున్నారు.

శాస్త్రవేత్తల వినూత్న ఆవిష్కరణ

రొయ్య పాట్టుతో విత్తనం జట్టు

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): వృథాగా పడేసే రొయ్య పొట్టుకు పలు సేంద్రీయ పదార్థాలను కలిపి విత్తనాలపై పొరలుగా చేసి నాటడం ద్వారా అధిగ దిగుబడితో పాటు చీడపీడల నివారణ, భూసార సంరక్షణతో మొక్కలకు రక్షాకవచంగా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ నూనెగింజల పరిశోధన సంస్థ (ఐఐవోఆర్) శాస్త్రవేత్తలు ఆర్డీ ప్రసాద్, కేఎస్‌వీ పూర్ణచంద్రికలు ఐదు సంవత్సరాల పాటు పరిశోధన చేసి మండలి (ఐకార్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ టీఆర్ శర్మ, ఐఐవోఆర్ డైరెక్టర్ ఆర్కే మాథుర్‌లు గురువారం రాజేంద్రనగర్‌లోని ప్రధాన కార్యాలయంలో బయో పాలిమర్‌ను ఆవిష్కరించారు. రొయ్య పొట్టును శుద్ధి చేసి, ద్రవంగా మార్చి దానికి మొక్కలకు మేలు చేసే ట్రైకోడెర్మా, ఇతర సూక్ష్మ పోషకాలు, జీవ, సేంద్రీయ పదార్థాలను కలిపి ఆ మిశ్రమాన్ని విత్తనాలకు పొరలుగా చేయించారు. వాటిని వికారాబాద్ జిల్లాలోని గిరిజన తండాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా, మంచి ఫలితాలు వచ్చాయి. బయో పాలిమర్ ఆధారిత సీడ్ కోడింగ్ విధానానికి బయో పాలిమర్ పేరిట దరఖాస్తు చేసుకోగా, వినూత్న ఆవిష్కరణగా పేటెంట్ లభించింది. బయోపాలిమర్‌ను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హైదరాబాద్‌కు చెందిన శ్రీకర్ బయోటెక్, కోల్‌కతాకు చెందిన ఎదుకా ఆగ్రోటెక్ సంస్థలతో ఐఐవోఆర్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు బయోపాలిమర్‌ను ఎకోమెర్ పేరిట శుక్రవారం నుంచి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని శ్రీకర్ బయోటెక్ ఛైర్మన్ శ్రీనివాస రావు వెల్లడించారు.

మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు

ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి జీవన్‌రెడ్డికే ఛాన్స్

ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు హాజరయ్యారు.జీవన్ రెడ్డి పోటీకి రెడీగా ఉంటే ఆయన పేరు హైకమాండ్ కు పంపిస్తామన్నారు అధ్యక్షుడు ముఖేష్ కుమార్. ఒకవేళ ఆయన పోటీకి ఆసక్తి చూపకుంటే మరో అభ్యర్థి ఎంపిక కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అప్పుడు సీనియర్ మంత్రులతో కలిసి ఓ కమిటీ వేస్తామన్నారు. ఈలోగా సాధ్యమైనంత ఎక్కువమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేలా ఆ జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జీవన్‌రెడ్డి 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది మార్చితో ఆయన పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీకి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం 42 అసెంబ్లీ సెగ్మెంట్లను కలిగి ఉంది. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని టీపీసీసీ ఆదేశించింది.

9న కొత్వాల్‌గూడ ఎకో పార్కు ప్రారంభం!

ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా చకచకా ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ఔటర్ రింగ్‌రోడ్డు వెంబడి హిమాయత్‌సాగర్ చెంత సిద్ధం చేసిన కొత్వాల్‌గూడ ఎకో పార్కు సందర్శకుల కోసం సిద్ధమవుతోంది. ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 9న దీన్ని ప్రారంభించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) చకచక ఏర్పాట్లు చేస్తోంది. వీటితో పాటు హెచ్ఎండీఏ పరిధిలో నిర్మాణం చేస్తున్న కాలనీ పార్కులనూ అందుబాటులోకి తేనున్నారు. ఐటీ కారిడార్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానం చేసే ఔటర్ రింగ్‌రోడ్డుకు ఆనుకొని దాదాపుగా 85 ఎకరాల విస్తీర్ణంలో కొత్వాల్‌గూడ ఎకో పార్కుకు శ్రీకారం చుట్టారు. రెండేళ్ల కిందట హెచ్ఎండీఏ ఈ పార్కు నిర్మాణాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పార్కులో మొదటి దశ పనులు లక్ష్యం మేరకు పూర్తయ్యాయి. మొత్తం రూ.300 కోట్ల భారీ అంచనా వ్యయంతో దీనిని అంతర్జాతీయ స్థాయిలో రూపొందిస్తున్నారు. నగర శివారు ప్రాంతంలో ఉన్న కొత్వాల్ గూడ ఎకో పార్కును పక్కనే హిమాయత్‌సాగర్ ఉంది. ఏడాది పొడవునా నిండుగా ఉండటంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది సందర్శకులు ఈ జలాశయం చూసేందుకు వస్తుంటారు. ఇలాంటి ప్రాంతంలోనే హెచ్ఎండీఏ చేపట్టిన ఎకో పార్కుతో ఎంతో మందికి కనులవిందుగా మారనుంది. ఇందులో భాగంగానే అతిపెద్ద అక్వేరియం అత్యంత ప్రత్యేకంగా ఉండనుంది. ఎకో పార్కులో తొలి విడతలో ఎలివేటెడ్ వాక్‌వే(నడక దారి), పక్షుల గ్యాలరీ, వివిధ రకాల పూలతో కూడిన ఉద్యానవనం, బటర్‌ఫ్లై పార్కు, పార్కులో అందంగా తీర్చిదిద్దిన పచ్చికబయళ్లను(గడ్డి) సందర్శకులకు అందుబాటులోకి తేనున్నారు.

గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్పీ హస్తం

కొండా సురేఖ సంచలన ఆరోపణలు

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు. కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు.

సహకార సొసైటీలకూ ఐఆర్

యూనివర్సిటీ, ప్రభుత్వరంగ సంస్థ ఉద్యోగులకు వర్తింపు

మూల వేతనంపై ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా సహకార సొసైటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ఐఆర్/మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మూల వేతనంపై 5 శాతం ఐఆర్ (మధ్యంతర భృతి) మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సొసైటీలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ప్రస్తుతం అందుతున్న మూలధన వేతనంపై 5 శాతం మధ్యంతర భృతి మంజూరు చేస్తూ తెలంగాణ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో.. ఈ రంగంలోని ఉద్యోగులకు పెరిగిన జీతాలు అందుకోనున్నారు. క్రితం ఏడాది అక్టోబర్ లో ప్రభుత్వ ఉద్యోగులు, ఫించన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం మధ్యంతర భృతిని పెంచింది. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఆ నిర్ణయంతో లబ్ధి పొందారు. కాగా.. వారికి సైతం అప్పట్లో 5 శాతమే మధ్యంతర భృతిని అందించారు.

ప్రియుడితో కలిసి భర్త హతమార్చిన భార్య

ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది

నాగర్‌కర్నూల్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కట్టుకున్న భర్తనే ప్రియుడితో కలిసి దారుణంగా హత్య చేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ హత్యపై ఎవరికీ అనుమానం రాకుండా ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేసి, పోలీసులకు అడ్డంగా పట్టుబడ్డారు. ఈ ఘటనకు సహకరించిన మరో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించిన వివరాలను నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వరాల్లోకి వెళితే, 2011లో కీర్తి, జగదీష్ ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం నాగర్‌కర్నూల్‌లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. జగదీష్ బిజినపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బిజినపల్లి మండలంలో గుడ్లనర్వ గ్రామానికి చెందిన నాగరాజుతో కీర్తికి పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త తప్పుదారి పట్టి, వివాహేతర సంబంధంగా మారింది. ఈ విషయంపై కీర్తి, జగదీష్ మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. కీర్తి ప్రియుడు నాగరాజుకు కూడా తన భార్యతో ఈ వివాహేతర సంబంధంపై గొడవలు జరుగు తుండేవి. ఈ గొడవలకు ముగింపు పలకాలని కీర్తి, నాగరాజులు నిర్ణయించుకున్నారు. కీర్తి భర్త జగదీష్‌ను హతమార్చితే తమ సంబంధానికి అడ్డు ఉండదని భావించారు. కీర్తి, నాగరాజు నవంబర్ 25వ తేదీన పథకం ప్రకారం మత్తు మందు కలిపిన మద్యాన్ని జగదీష్‌కు తాగించారు.అయినా జగదీష్ చనిపోకపోవడంతో సమీపంలో ఉన్న కేఎల్ఐ కాలువలోకి తీసుకెళ్లి అందులో ముంచి అతనికి ఊపిరాడకుండా చేసి చంపేశారు.

కార్తీక వన భోజనాలకు గోపా ఆహ్వానం

పాల్గొననున్న గౌడ కులస్తులు

హైదరాబాద్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ఒకటవ తారీకు ఆదివారం రోజున.హైదరాబాద్ సంజీవయ్య పార్కులో లో కార్తీక మాసం సందర్భంగా గోపా (గౌడ్స్ ప్రొఫెషనల్ అఫీషియల్) ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలను నిర్వ హిస్తున్నామని గోపా ప్రతినిధులు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గౌడ కులస్తులందరూ.ఈ వన మహోత్సవంలో పాల్గొని ఉల్లాసంగా గడుపుతూ ఒకరి కొకరు, ఐక్యమత్యాన్ని పెంపొందించు కునేందుకు.ఈ కార్యక్రమం, ఎంతో దోహద పడ నుందని అన్నారు.ఈ కార్య క్రమంలో.పురుషులకు మహిళలకు పిల్లలకు. ఆటపాటలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నారు.

శ్రీవారిని దర్శించుకున్న రఘురామ

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ దర్శన విరామ సమయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రఘురామను ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సన్మానించారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 25 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 13 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 56,952 మంది భక్తులు దర్శించుకోగా 21,714 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ రూ. 3.84 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

అమరావతిలో న్యాక్
అకాడమీ ఏర్పాటుకు కేంద్రం అంగీకారం

ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి వెల్లడి

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్రం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోంది. తాజాగా అమరావతిలో మరో కేంద్ర సంస్థ నెలకొల్పాలని నిర్ణయించింది. నేషనల్ అకాడమీ అప్ కన్‌స్ట్రక్షన్ ను నెలకొల్పేందుకు కేంద్రం నిర్ణయించిందని ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం వల్ల యువత స్కిల్ డెవలప్‌మెంట్‌లో అభివృద్ధిలో ముందడుగు వేస్తామని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మరో వైపు అమెరికాలోని గ్రాండ్ క్యాన్యన్ తరహాలో గండికోటను అభివృద్ధి చేసే బాధ్యతను కూడా కేంద్రం తీసుకుంది. గండికోట అభివృద్ధికి రూ.77.91 కోట్లను మంజూరు చేసింది. చరిత్రాత్మక గండికోట వైభవాన్ని పునరుద్ధరించడానికి, పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి కేంద్రప్రభుత్వం ఆ నిధులు మంజూరు చేసింది. కోట అభివృద్ధితో పాటు స్థానిక నదీ పరివాహక ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా అందుబాటులోకి తెచ్చేందుకు ఆ నిధులను వినియోగించనున్నారు. గండికోట ప్రాభవం, ప్రాశస్త్యం భవిష్యత్ తరాలకు తెలియజేసేలా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

విద్యావ్యవస్థపై నారా లోకేశ్ కొత్త నిర్ణయం

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిసెంబర్ 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశం నిర్వహించాలని మంత్రి నిర్ణయించారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మెగా సమావేశానికి ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలను ఆహ్వానిస్తూ మంత్రి లోకేష్ శుక్రవారం లేఖను విడుదల చేశారు. విద్యావ్యవస్థకు అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిగా సమావేశం ఉండనుందన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి డిసెంబర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరుగనుందని తెలిపారు. సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ... సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ఒకే పాఠశాలలో కాకుండా వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్- టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, పరివర్తన, క్రమశిక్షణను తల్లిదండ్రులు తెలుసుకోవచ్చి మంత్రి లోకేష్ లేఖలో పేర్కొన్నారు.

రద్దీకి తగ్గట్టు తిరుపతికి ప్రత్యేక రైళ్లు

విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు కోచ్‌లు

హిసార్ నుంచి తిరుపతికి రెండు వారంతపు ప్రత్యేక సర్వీసులు

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): రైళ్లలో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. రద్దీకి తగ్గట్టు రైల్వే శాఖ ఏర్పాట్లు చేస్తోంది. తాజాగా రైల్వే అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుపతికి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు కోచ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. రైల్వే ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. అదనపు రద్దీ క్లియర్ చేయడానికి హిసార్ నుంచి తిరుపతికి రెండు వారంతపు ప్రత్యేక సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. విశాఖపట్నం- సికింద్రాబాద్- విశాఖపట్నం వందేభారత్ రైళ్లకు అదనపు కోచ్‌లను తీసుకురానుంది. హిసార్‌లో బయలుదేరే హిసార్- తిరుపతి వీక్లీ స్పెషల్ (04717) రైలు డిసెంబర్ 7 నుంచి డిసెంబర్ 14 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు ప్రతి శనివారం హిసార్‌లో బయలుదేరుతుంది. మరుసటి రోజు ఆదివారం తిరుపతి చేరుకుంటుంది. తిరుపతిలో బయలుదేరే తిరుపతి- హిసార్ వీక్లీ స్పెషల్ (04718) రైలు డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 16 వరకు నడుస్తుంది. ఈ రైలు ప్రతి సోమవారం తిరుపతిలో బయలుదేరుతోంది. మరుసటి రోజు మంగళవారం హిసార్ చేరుకుంది. ఈ రెండు రైళ్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఖమ్మం, వరంగల్, సిర్పూర్ కాగజ్‌నగర్ తదితర రైల్వే స్టేషన్‌ల్లో ఆగుతాయి. సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడిచే (20707) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు కోచ్‌లు జత చేయనున్నారు. ఈ రైళ్లు ప్రస్తుతం 8 కోచ్‌లతో నడుస్తున్నాయి. మరో 8 బోగీలు జత చేయనున్నారు. ఇకనుంచి 16 కోచ్‌లతో ఈ రైలు సేవలు అందించనుంది.సికింద్రాబాద్- విశాఖ మధ్య నడిచే మరో వందేభారత్ రైలు (20833) ప్రస్తుతం 16 బోగీలతో సేవలు అందిస్తోంది. దీనికి మరో 4 జత చేయనున్నారు. దీంతో ఇక నుంచి 20 కోచ్‌లతో సేవలు అందించనుంది. ప్రయాణీకుల రద్దీని తగ్గించడానికి వాల్తేర్ డివిజన్‌లోని విశాఖపట్నం-కిరండూల్ రైళ్లకు స్లీపర్, థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్‌ను పెంచింది.విశాఖపట్నం-కిరండూల్ ప్యాసింజర్ స్పెషల్ (08551) రైలుకు డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు ఒక స్లీపర్ క్లాస్ పెంచనున్నారు. డిసెంబర్ 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 26, 28, 30, జనవరి 1 తేదీల్లో ఒక థర్ట్ ఏసీ ఎకానమీ కోచ్‌ను జత చేయనున్నారు. కిరండూల్- విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ (08552) రైలుకు డిసెంబర్ 2 నుండి జనవరి 1 వరకు ఒక స్లీపర్ క్లాస్ పెంచుతారు. 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29, 31, జనవరి 2 తేదీల్లో ఒక థర్ట్ ఏసీ ఎకానమీ కోచ్‌ను జత చేస్తారు. డిసెంబర్‌లో దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లో భద్రతా పనులు జరుగుతున్నాయి. దీంతో రైళ్ల నంద్యాల - ధోనే - అనంతపురం సాధారణ రూట్‌కు బదులుగా నంద్యాల - యర్రగుంట్ల - గూటి - అనంతపురం మీదుగా మళ్లించనున్నారు. పూరీ నుండి బయలుదేరే పూరీ - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (22883) రైలు డిసెంబర్ 6న మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే స్టాప్‌ను తొలగించారు. యశ్వంత్‌పూర్ నుండి బయలుదేరే యశ్వంత్‌పూర్ - పూరీ ఎక్స్‌ప్రెస్ (22884) రైలు డిసెంబర్ 7న మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే స్టాప్‌ను తొలగించారు. హౌరా నుండి బయలుదేరే హౌరా - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (22831) రైలు డిసెంబర్ 4, 11 తేదీల్లో మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే, గూటి స్టాప్‌లను తొలగించారు. యశ్వంత్‌పూర్ నుండి బయలుదేరే యశ్వంత్‌పూర్ - హౌరా ఎక్స్‌ప్రెస్ (22832) రైలు డిసెంబర్ 6, 13 తేదీల్లో మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే, గూటి స్టాప్‌లను తొలగించారు. ప్రజలు, ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తదనుగుణంగా ప్రయాణాలు చేసుకోవాలని గుంతకల్ రైల్వే డివిజన్ అధికారులు సూచించారు.

అబద్ధాల్లో జగన్‌కు ఆస్కార్
ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ.2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అంటూ వ్యాఖ్యలు చేశారు. "అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా . అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు?.. రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని.. మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

ఏసీ బస్సులలో ఛార్జీలు తగ్గింపు!

ఏపీలో ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతుండడంతో, బస్సు ప్రయాణికులపై ఆ ఎఫెక్ట్ చూపుతుంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఇప్పుడు ఏపీ బస్సులు ఎక్కేందుకు జంకుతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సు సర్వీసులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సీట్లు ఫుల్ కాకుండానే అలాగే వెళ్లాల్సివస్తోంది..! ఆర్టీసీపై శీతాకాలం ప్రభావం చూపుతోంది. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతూ ఉండడంతో బస్సు ప్రయాణాలపై ఆ ప్రభావం చూపుతోంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఏసీ బస్సులను ఎక్కేందుకు హడలిపోతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ సర్వీస్ బస్సుల్లో సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. సీట్లు పూర్తిగా నిండకుండానే అలాగే వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో ఆర్టీసీ నష్టాలను నివారించాలని, ప్రయాణికులను ఆకర్షించేందుకు నెల రోజుల పాటు ఏసీ బస్సుల్లో ఛార్జీలను 10 నుంచి 20 శాతం తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయాణికులకు లబ్ధి చేకూరుతున్న దృష్ట్యా బస్సుల్లో సీట్లు నిండటం సహా ఆదరణ పెరిగేందుకు ఉపకరిస్తుందని అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఉష్ణోగ్రతలు ఆంధ్రప్రదేశ్‌లో రోజు రోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయి. రాత్రివేళల్లో కొన్ని ప్రాంతాల్లో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీని ప్రభావంతో చలి విజృంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆర్టీసీ పైనా దీని ప్రభావం పడింది. చలి విపరీతంగా పెరగడంతో పలు రూట్లలో ఆర్టీసీ ఏసీ బస్సులు ఎక్కే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. దీంతో ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రద్దీ తక్కువగా ఉన్న రూట్లలో పలు ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఏసీ బస్సుల్లో సీట్ల ఖాళీలను బట్టి 10 నుంచి 20 శాతం ఛార్జీ తగ్గించాలని ఆర్టీసీ ఆదేశాలు జారీ చేసింది. బస్సుల్లో నిండిన సీట్ల సంఖ్యను బట్టి ఛార్జీలను డిసెంబర్ నెలకు మాత్రమే వర్తించేలా ఛార్జీలు తగ్గించాలని ఆర్టీసీ ఆదేశించింది.ఏ ఏ రూట్లలో ఏ బస్సుల్లో ఛార్జీలు తగ్గించాలనే నిర్ణయాన్ని జిల్లా ఇన్ చార్జీగా ఉన్న డీపీటీవోలకు అప్పగించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తూ ఆయా జిల్లాల డీపీటీవోలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు మధ్య నడిచే ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తూ ఎన్టీఆర్ జిల్లా డీపీటీవో ఎం. యేసుదానం ఆదేశాలు జారీ చేశారు. ఆది, శుక్రవారాల్లో మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఏసీ బస్సుల్లో ఛార్జీలు తగ్గిస్తున్నట్లు తెలిపారు. తగ్గించిన ఛార్జీలు డిసెంబర్ 1 నుంచి 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. విజయవాడ %-% హైదరాబాద్ మధ్య తిరిగే దాల్ఫిన్ క్రూయిజ్, అమరావతి బస్సుల్లో టికెట్ ఛార్జీ 10 శాతం తగ్గించారు. ఆదివారం నాడు హైదరాబాద్‌కు, శుక్రవారం నాడు విజయవాడకు వెళ్లే రూటులో ఛార్జీ తగ్గింపు లేదని తెలిపారు.. అదే విధంగా విజయవాడ - బెంగళూరు మధ్య తిరిగే వెన్నెల స్లీపర్, అమరావతి బస్సుల్లో టికెట్ ఛార్జీ 20 శాతం తగ్గించారు. విజయవాడ - బెంగళూరు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సుల్లో ఛార్జీ రూ. 2,170 రూపాయల నుంచి రూ. 1,770 రూపాయలకు తగ్గించారు. విజయవాడ-బెంగళూరు మధ్య అమరావతి ఏసీ బస్సుల్లో ఛార్జీ రూ. 1,870 రూపాయలు ఉండగా దాన్ని రూ. 1,530 రూపాయలకు తగ్గించారు. ఈ రూట్లో ఆదివారం బెంగళూరు కు, శుక్రవారం విజయవాడ కు వెళ్లే ప్రయాణికులకు ఛార్జీ తగ్గింపు లేదని అధికారులు తెలిపారు. విజయవాడ విశాఖపట్నం మధ్య నడిచే అన్ని అమరావతి ఏసీ బస్సుల్లో ఛార్జీ 10శాతం తగ్గించారు. విజయవాడ -విశాఖ -అమరావతి బస్సుల్లో ఛార్జీ రూ.1,070 రూపాయల నుంచి రూ. 970 రూపాయలకు తగ్గించారు. రాను పోను టికెట్లు ఒకేసారి రిజర్వు చేసుకున్న వారికి ఛార్జీలో 10 శాతం రాయితీ వర్తింపజేయనున్నట్లు ఆర్టీసీ తెలిపింది. ప్రయాణికులు సదావకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నెలాఖరు వరకు ఛార్జీలు తగ్గింపు వర్తింపజేయాలని ఆదేశించారు. బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో తక్కువగా ఉంటే చార్జీపై తగ్గింపు ఇచ్చే గడువును మరికొన్ని రోజులు పెంచే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ అనంతరం బస్సుల్లో రద్దీ పెరిగితే ఛార్జీల తగ్గింపును తీసివేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

ప్లెయాష్ ఉచితం

స్థానికులకు ఉపాధి: ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): సీఎంతో సమావేశమైన అనంతరం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. 'థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వచ్చే బూడిద (ప్లెయాష్) పూర్తిగా ఉచితం. పీఎంఈజీపీలో భాగంగా స్థానికులకు ఉపాధి కల్పించేందుకు దీన్ని తీసుకెళ్తున్నాం. ఈ అంశాలపై సీఎం ఆదేశాల మేరకు వచ్చి వివరణ ఇచ్చాం. జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం పెద్ద లేఖ రాశారు. లేఖ రాసిన వారు స్వయంగా రావాలి కదా.?. విలువ లేని ప్లెయాష్ గురించి వివాదం తీసుకొచ్చారు. బూడిదను దూరంగా తీసుకెళ్లడం దేనికి.?. స్థానికులకు ఇచ్చిన తర్వాతే ఇతరులకు ఇవ్వాలని సీఎంకు తెలిపాం. దీనిపై మా వివరణ విన్న సీఎం.. పోలీస్, రెవెన్యూ, ఇంటెలిజెన్స్ అందరి నుంచి వివరాలు తెలుసుకుని వివాదం పరిష్కరిస్తామన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ ఆయన ప్రాంతంలో ఉంది కాబట్టే ప్లెయాష్ అడుగుతున్నారు. ఏదైనా జేసీ ప్రభాకర్ రెడ్డి కూడా సీఎం వద్దకు వచ్చి పూర్తి వివరాలు ఇవ్వాలి. కానీ ఎందుకు రాలేదు.?. లేఖ మాత్రమే ఇచ్చి ఊరుకున్నారు.' అని ఆదినారాయణరెడ్డి ప్రశ్నించారు. రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఆర్టీపీపీ) ప్లెయాష్ వివాదం సచివాలయానికి చేరింది. సీఎం చంద్రబాబు పిలుపుతో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి , భూపేష్ రెడ్డి సచివాలయానికి వచ్చి సీఎంతో సమావేశమయ్యారు. తాను జ్వరం వల్ల హాజరు కావడం లేదని జేసీ ప్రభాకర్‌రెడ్డి సమాచారం ఇచ్చారు. ప్లెయాష్ కాంట్రాక్టులో నేతల మధ్య వివాదంతో కూటమి ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటోందని ఇప్పటికే సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నేతలతో చర్చించేందుకు సిద్ధమయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బూడిదను అప్పటి జమ్మలమడుగు, తాడిపత్రి ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, పెద్దారెడ్డిలు సిమెంట్ పరిశ్రమలకు సరఫరా చేసేవారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గీయులు బూడిదను తరలించడం ప్రారంభించారు. దీనిపై ఇటీవల ఆదినారాయణరెడ్డి వర్గీయులు అడ్డు చెప్పడంతో వివాదం ముదిరి పాకాన పడింది. ఆదినారాయణరెడ్డి వర్గీయులు సరఫరా చేసే బూడిదను తాడిపత్రి పరిసరాల్లోని సిమెంట్ పరిశ్రమలకు సరఫరా కాకుండా ప్రభాకర్ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో వివాదం రేగగా.. పంచాయతీ సీఎం వద్దకు చేరింది. ఆయన వారితో చర్చించారు. కాగా ఈ సమావేశానికి జేసీ ప్రభాకర్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఆయన ఇలాకాలో అల్ట్రాటెక్ పరిశ్రమ ఉంది. అయితే, థర్మల్ విద్యుత్ కేంద్రం మాత్రం జమ్మలమడుగు పరిధిలో ఉంది. అక్కడి నుంచి ప్లెయాష్‌ను తాడిపత్రికి సమీపంలోని సిమెంట్ పరిశ్రమకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఒక నియోజకవర్గంలో బూడిద దొరుకుతుండగా.. మరో నియోజకవర్గంలోని పరిశ్రమకు ఇది ఉపయోగపడుతుంది. ఈ క్రమంలోనే నేతల మధ్య బూడిద తరలింపు విషయంలో వివాదం నెలకొంది.

ప్రజల్లోకి జగన్

సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు

సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి నిర్ణయం

పర్యటనలో నేరుగా కార్యకర్తలతోనే సమావేశం

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): జిల్లాల పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు.. సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రతి బుధ, గురువారం కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు. పార్టీ బలోపేతానికి వారి నుంచే స్వయంగా సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. అలాగే రోజుకు మూడు, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో భేటీ కానున్నట్లు జగన్ తెలిపారు. తాను జిల్లాల పర్యటనలకు వచ్చేలోగానే జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయి నుంచి మండలస్థాయి వరకు వివిధ విభాగాలకు సంబంధించిన అధ్యక్షులు, అన్ని కమిటీలు పూర్తి చేయాలని జిల్లా అధ్యక్షులకు ఇప్పటికే చెప్పామన్నారు. తన కార్యక్రమం మొదలైన తర్వాత మండలస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు పార్టీ వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమం చేస్తామని.. ఆ తర్వాత బూత్ కమిటీల నుంచి గ్రామ కమిటీల ఏర్పాటు చేసే కార్యక్రమం కూడా చేపడతామన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రతి ఒక్కరికీ ఒక ఫేస్ బుక్, ఇన్‌స్టా, వాట్సప్ ఉండాలి. ఎక్కడ ఏ అన్యాయం జరిగినా దాన్ని వీడియో తీసి అప్ లోడ్ చేయాలి. యూట్యూబ్‌లో కూడా పోస్ట్ చేయాలని జగన్ స్పష్టం చేశారు. సంవత్సరం పూర్తయ్యే సరికి గ్రామంలో తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును ప్రశ్నిస్తూ ప్రతి ఇంట్లోంచి వాయిస్ రావాలన్నారు. అది మనం చేస్తూ, మన కార్యకర్తలతో చేయించాలని సలహా ఇచ్చారు. సూపర్ సిక్స్ ఏమైంది? ఏమైంది సూపర్ సెవన్? మాకు చెప్పిన మాటలు ఏమయ్యాయి? అన్న దగ్గర నుంచి మొదలైన ప్రశ్నల వర్షం... ఏమైంది మా స్కూల్? ఏమైంది మా హాస్పిటల్? ఏమైంది మా పంటల కొనుగోలు పరిస్థితి? ఏమైంది మా ఆర్బీకే అన్నవరకు ప్రశ్నలు లేవాలని సూచించారు. ఇది జరగాలంటే మండల, మున్సిపాల్టీ వార్డు స్థాయిలో మీరు చాలా కీలకమైన పాత్ర పోషించాలి. మండలస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా మీరంతా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. తన కార్యక్రమం మొదలైన తర్వాత మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నాతో పాటు మీరూ, నేనూ ఇద్దరం కలిసి పార్టీని బలోపేతం చేసే కార్యక్రమం చేయాలి. ఇది మన ఎజెండా. గతంలో మనకు 151 స్థానాలు వచ్చాయి. ఈ సారి తెలుగుదేశం పార్టీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి కష్టాలుంటాయి, నష్టాలుంటాయని కేరెక్టర్, క్రెడిబులిటీ మనం పడేస్తే మరలా ఏరుకోవడం కష్టం. కష్టకాలంలో ఉన్నప్పుడే మనకు అదొక పరీక్ష అని పార్టీ నేతలకు సూచించారు.

జగన్ మేకపోతు గాంభీర్యం

అదానీ అంశంపై మంత్రి అనగాని

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): జగన్ రెడ్డి... అదానీ విద్యుత్ కుంభకోణం కేసులో మొగుడ్ని కొట్టి మొగసాలకెక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన రెండు లక్షల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ రెడ్డి... నిజాన్ని ఒప్పుకోకుండా... తానేదో తక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నానని, అందుకు తనకు బిరుదులు, అవార్డులు కూడా ఇవ్వొచ్చంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. "జగన్ రెడ్డికి నిజంగానే అవార్డులు, బిరుదులు ఇవ్వొచ్చు. తన అవినీతి సామ్రాజాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి ప్రపంచ స్థాయిలో అవినీతి పరుడిగా పేరు సంపాదించినందుకు 'ఇంటర్నేషనల్ క్రిమినల్' అనే అవార్డు ఇవ్వొచ్చు. ప్రజా రాజధాని అమరావతి పై హామీని తుంగలో తొక్కినందుకు, హామీలు ఇచ్చి ప్రజలను మోసిగించినందుకు 'నమ్మక ద్రోహి' అనే అవార్డు కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఆర్థిక నేరగాడిగా జైలు శిక్ష అనుభవించి దేశంలోనే అందరి కన్నా ఎక్కువ కాలం బెయిల్ పైన బయట ఉన్న వ్యక్తిగా ' బెయిల్ పక్షి' అనే బిరుదు ఇవ్వాల్సిందే. పదే పదే అబద్ధాలు చెబుతూ... చెయ్యని, చేయలేని గొప్పలు చెప్పుకునే జగన్ రెడ్డికి 'పిట్టల దొర' టైటిల్ కరెక్ట్ గా సెట్ అవుతుంది. సిగ్గు లజ్జా ఉన్న ఏ వ్యక్తి కూడా చేయని విధంగా సొంత చెల

అదానీ, సంభల్ కుదుపు

పార్లమెంట్ సమావేశాల్లో రచ్చ

కొనసాగుతున్న వాయిదాల పర్వం

సమావేశాలు సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినాదాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ (సోమవారానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించారు. అటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి. అదానీ వ్యవహారంపై చర్చకు విపక్షాల పట్టుతో గందరగోళం తలెత్తింది. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు.

రోడ్డు ప్రమాదంలో

బిర్సా ముండా మునిమనవడు మృతి

రాంచీ, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ఆదివాసీల ఆరాధ్యదైవం, గిరిజన వీరుడు బిర్సా ముండా ముని మనవడు మంగల్ ముండా శుక్రవారం మృతిచెందారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతను ఓ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే గుండెపోటు రావడంతో ఆయన ప్రాణాలు విడిచారు. మంగల్ ముండా వయసు 45 ఏళ్లు. అర్ధరాత్రి 12.30 నిమిషాలకు ఆయన తుదిశ్వాస విడిచారు. రాంచీలో ఉన్న రాజేంద్ర ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఆయన మృతిచెందారు. జార?ండ్‌లోని ఖుంతి జిల్లాలో జరిగిన ప్రమాదంలో.. వాహనం రూఫ్ మీద నుంచి మంగల్ ముండా కిందపడిపోయారు. నవంబర్ 25వ తేదీన ఆ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ అతనికి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నించామని, కానీ సక్సెస్ కాలేకపోయినట్లు రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ హీరన్ బిరువా తెలిపారు.

13 రోజుల తర్వాత తెరుచుకున్న స్కూళ్లు

మణిపూర్‌లో రగులుతున్న కుకీ, మైతీ ఘర్షణలు

ఇంఫాల్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): కుకీ, మైతీ జాతుల మధ్య ఘర్షణలతో రగులుతున్న మణిపూర్‌లో క్రమంగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్రంలో భారీగా సైనికులను కేంద్ర ప్రభుత్వం మోహరించింది. ఈ నేపథ్యంలో ఇంఫాల్, జిరిజామ్ జిల్లాల్లో గత 13 రోజులుగా మూతబడిన పాఠశాలలు, కాలేజీలు తిరిగి తెరచుకున్నాయి. శుక్రవారం నుంచి రెగ్యులర్ తరగతులు ప్రారంభింస్తున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ వెల్లడించింది. దీంతో ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు పునఃప్రారంభమయ్యాయి. గత కొంతకాలంగా నిరుగప్పిన నిప్పులా ఉన్న మణిపూర్‌లో ఈ నెల 16న మళ్లీ హింస చెలరేగింది. అల్లరి మూకలు మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లకు నిప్పంటించాయి. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఇంటిపై దాడి చేయడానికి యత్నించాయి. కర్ఫ్యూ విధించినా ఇండ్లను దగ్ధం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ఇంఫాల్ లోయలో తీవ్ర అశాంతి నెలకొంది. దీంతో ఇంఫాల్ వ్యాలీలోని 5 జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలను నవంబర్ 23 వరకు మూసివేసి ఉంచుతామని అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కక్చింగ్ జిల్లాలలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలన్నీ మూతబడి ఉంటాయని చెప్పారు. దానిని శుక్రవారం వరకు పొడిగించారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీగా సైన్యాన్ని మోహరించింది. దీంతో కేంద్ర బలగాల మొత్తం కంపెనీల సంఖ్య 288కు చేరింది.

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా.. 9 మంది మృతి

గోండియా, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా పడటంతో 9 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రంలోని గోండియా జిల్లాలో చోటు చేసుకుంది. భండారి నుంచి గోండియా వెళుతున్న బస్సుకు కోహ్‌మారా హైవే వద్ద ఎదురుగా బైక్ వచ్చింది.ఈ బైక్‌ను తప్పించే క్రమంలో డ్రైవర్ బస్సును మరోవైపుకు తిప్పాడు. దీంతో బస్సు బోల్తా పడిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బోస్సు బోల్తా పడిన తర్వాత డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దురదృష్టకరమన్నారు. మృతులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అవసరమైన వైద్య సాయం అందించాలని అన్నారు. ప్రమాదం విషయం తెలియగానే అధికారులు, వైద్యులు సంఘటన స్థలానికి వెళ్లారు.

ఐక్యతే ఆయుధం

పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం.. పార్టీ విజయమే గెలుపుగా భావించాలి

పార్టీ బలమే మన శక్తికి ఆధారం

3 రాష్ట్రాల ఎన్నికలో ఆశించిన ఫలితాలు రాలేదు

ఇది భవిష్యత్తులో కాంగ్రెస్‌కు సవాల్‌గా మారతుంది

పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు

ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. “పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సా హంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది” అని ఖర్గే తేల్చి చెప్పారు.”సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్ఫ్యూజన్‌లో పడ్డారు” అని ఖర్గే అన్నారు. “కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి” అని ఖర్గే సూచించారు.

నర్సుపై అత్యాచారం

యూపీలో దారుణం

జలౌన్, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): ఉత్తరప్రదేశ్‌లోని జలౌన్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు వ్యక్తులు ఓ నర్సుపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.. మరో మరో నలుగురు ఆమెను పట్టుకుని బంధించారు. అనంతరం ఆమెపై కర్రతో దాడి చేశారని, ఆపై ఆమె ప్రైవేట్ పార్ట్స్‌లో కారం పొడి పోసి, కర్రను చొప్పించి తీవ్రంగా దాడిచేసినట్లు బాధితురాలి కుటుంబం పేర్కొంది. ఈ దారుణ ఘటన చురి? పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది.. అయితే ఆ మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారని పోలీసులు చెబుతున్నారు. ఆమె కొన్ని తీవ్ర ఆరోపణలు చేసిందని, దాని ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చురీ? పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఆమె స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్నట్లు మహిళ భర్త తెలిపారు. ఆమె గురువారం ఉదయం 9 గంటల సమయంలో స్కూటర్‌పై ఆసుపత్రికి వెళ్తుండగా కొంతమంది వ్యక్తులు ఆమెను అడ్డగించి పొలాల్లోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆమె తనకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పిందని.. ఒక వ్యక్తి, అతని మేనల్లుడు.. మరికొందరు ఆమెను కొట్టినట్లు చెప్పిందన్నారు.. నలుగురు వ్యక్తులు ఆమెను పట్టుకొనగా.. ఇద్దరు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పిందని తెలిపారు. ఈ ఘటనపై అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (జలాన్) ప్రదీప్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. ఒక మహిళను కొట్టినట్లు సమాచారం అందుకున్న పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లిందన్నారు. మహిళ అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం కలిగి ఉందన్నారు.. ఆ వ్యక్తి, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారన్నారు. పోలీసు బృందం ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లిందని.. ఈ క్రమంలో ఆమె కొన్ని తీవ్రమైన ఆరోపణలు చేసిందన్నారు.

మహాయుతి కీలక సమావేశం రద్దు

అసంతృప్తిలో షిండే వర్గం

షిండేకు ఉపముఖ్యమంత్రిపై అసంతృప్తి

ముంబై, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): మహారాష్ట్ర సీఎం ప్రకటనే తరువాయి అనుకుంటున్న సమయంలో.. ఒక్కసారిగా మహాయుతి నేతల కీలక సమావేశం రద్దవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే అమావాస్య కారణంగానే మహాయుతి మీటింగ్ రద్దైనట్లు తెలుస్తోంది. రెండ్రోజులపాటు శుభముహూర్తాలు లేకపోవడం సమావేశాన్ని క్యాన్సిల్ చేసినట్లు సమాచారం అందుతోంది. ఆదివారం రాత్రి ఢిల్లీ లేదా ముంబై ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. మీటింగ్ రద్దవ్వడంతో షిండే సతారాలోని తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. రెండ్రోజులపాటు అక్కడే ఉండి ఆదివారం నాటి మీటింగ్‌కు హాజరవుతారంటూ శివసేన నేతలు చెబుతున్నారు. అయితే షిండే ఇంకా అసంతృప్తితో ఉన్నారని పొలిటికల్ సర్కిల్‌లో రకరకాల చర్చలు వినిపిస్తున్నాయి. షిండే అలిగారని%౯% ప్రభుత్వ ఏర్పాటు చర్యలపై ఆయన అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై ఎమ్మెల్యే, శివసేన అధికార ప్రతినిధి సంజయ్ శిర్సత్ కీలక వ్యాఖ్యలు చేశారు. షిండేకు ఉపముఖ్యమంత్రి పదవి తగదని ఇదివరకే ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి అది సరికాదంటూ సంజయ్ అనడం చర్చనీయాంశమైంది. ఇక కూటమిలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులపై ఏకాభిప్రాయం కుదిరిన ప్పటికీ.. కొన్ని మంత్రి పదవుల కేటాయింపు విషయంలో మిత్రపక్షాల మధ్య ఇంకా స్పష్టత రానట్లు తెలుస్తోంది. గతంలో మాదిరి ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండనున్నట్లు తెలుస్తోంది. సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా అజిత్ పవార్, షిండేలు పదవులు చేపట్టడం దాదాపు ఖరారు అయినట్లే కనిపిస్తుంది. కేబినెట్‌లో బీజేపీకి 22 బెర్త్‌లు, శివసేనకు 12, ఎన్‌సీపీకి 9 పోర్ట్‌ఫోలియోలు దక్కే అవకాశం ఉంది. కీలక హోంశాఖను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే శివసేనకు పట్టణాభివృద్ధి, ప్రజాపనుల శాఖలు.. ఎన్సీపీకి ఆర్థిక శాఖను కేటాయించే ఛాన్స్ ఉంది. డిసెంబరు 2న ప్రమాణ స్వీకారం ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిలోని మూడు రాజకీయ పార్టీల నాయకులు.. శివసేనకు చెందిన ఏక్ నాథ్ షిండే, బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ ఢిల్లీ వెళ్లి వచ్చిన మర్నాడే షిండే అన్ని మీటింగ్స్ ను రద్దు చేసుకుని సొంతూరుకు వెళ్లడం గమనార్హం. ఢిల్లీలో వీరు బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా లతో చర్చలు జరిపారు. వచ్చే వారం ప్రారంభంలో ప్రమాణ స్వీకారం చేయబోయే కూటమిలోని మూడు పార్టీలకు ఇవ్వాల్సిన కేబినెట్ బెర్త్ లపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఢిల్లీలో అమిత్ షా సమక్షంలో కుదిరిన ఒప్పందం ప్రకారం.. బీజేపీకి ముఖ్యమంత్రి పదవి దక్కనుండగా, మహాయుతి కూటమిలోని శివసేన, ఎన్సీపీ (ఏపీ) లకు ఉప ముఖ్యమంత్రి పదవులు దక్కుతాయి. ఈ ప్రతిపాదనకు అమిత్ షా ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది.ఒక్కో మిత్రపక్షం శివసేన, ఎన్సీపీల నుంచి ఒక్కొక్కరు చొప్పున డెప్యూటీ సీఎంగా ఉంటారని అమిత్ షా ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి పదవికి తుది పేరును తర్వాత జరిగే సమావేశంలో నిర్ణయిస్తామని షిండే స్పష్టం చేశారు. “సమావేశం చాలా బాగా జరిగింది. సానుకూలంగా సాగింది. ఇది మొదటి సమావేశం. అమిత్ షా, జేపీ నడ్డాతో చర్చించాం. మరోమారు మహాకూటమి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ముఖ్య మంత్రి ఎవరనే దానిపై నిర్ణయం తీసుకుంటాం. ఆ సమావేశం ముంబైలో జరుగుతుంది” అని సమావేశం అనంతరం ఏక్ నాథ్ షిండే విలేకరులకు తెలిపారు.

ప్రభుత్వ ఏర్పాటుపై సానుకూల చర్చలు

రెండు రోజుల్లో సీఎంపై నిర్ణయం: షిండే

ముంబై, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకూ సీఎం ఎవరన్న సందిగ్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఒకటి లేదా రెండు రోజుల్లో దీనిపై ప్రకటన వస్తుందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా వెల్లడించారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లతో కూడిన మహాయుతి కూటమికి మెజారిటీ వచ్చినా సీఎం ఎవరన్న సంగతి తేలలేదు. సీఎం అభ్యర్థి ఖరారు విషయమై గురువారం దేశ రాజధానిలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ మిత్రపక్షాల భేటీ జరిగింది. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డాతో సానుకూల చర్చలు జరిగినట్లు తెలిపారు. సీఎం పదవిపై ఒకటి లేదా రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ముంబైలో మరోసారి చర్చించిన అనంతరం నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు. మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్లు తెలుస్తున్నది. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

కాకినాడలో ఇల్లీగల్ అంతు తేలుస్తా

అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేదిలేదు

డిప్యూటీ సీఎంగా ఉన్న నాకే సహకరించడం లేదు

కేంద్రానికి లేఖ రాస్తా: పవన్ కల్యాణ్ ఆగ్రహం

యాంకరేజ్ పోర్టులో పర్యటించిన పవన్ కల్యాణ్

అమరావతి, నవంబర్ 29 (ఋషి ప్రతినిధి): కాకినాడ యాంకరేజ్ పోర్టు అక్రమార్కులకు అడ్డాగా మారింది. కొన్ని ముఠాలు రేషన్ బియ్యం సహా పలు రకాల వస్తువులను ఓడలో విదేశాలకు తరలిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ రెండు రోజుల క్రితం సముద్రంలో బియ్యంలోడ్ వెళ్తున్న ఓడను ఛేజ్ చేశారు. సినీఫక్కీలో సముద్రంలోనే ఓడను నిలిపివేసి తనిఖీలు చేశారు. 5 కంటైనర్లలో విదేశాలకు తరలిస్తోన్న 38వేల టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు. వీటిలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఓడను కస్టమ్స్ అధికారుల బోట్లకు కట్టేసి కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి దర్యాప్తు చేస్తున్నారు. ఓడలో భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడ్డ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి బోటులో సముద్రం లోపలికి వెళ్లారు. కలెక్టర్ షాన్ మోహన్ పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. యాంకరేజ్ పోర్టు నుంచి టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు పవన్ కల్యాణ్. పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై ప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకి సైతం పవన్ కల్యాణ్ చురకలు అంటించారు. పోర్టులో అక్రమాలు జరుగుతుంటే మౌనంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అధికారుల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడ్డ బియ్యాన్ని పరిశీలించేందుకు వెళ్లిన తనకు అధికారులు సరిగా సహకరించలేదన్నారు పవన్ కల్యాణ్. బియ్యం అక్రమ రవాణా ముఠా వేళ్లూనుకుపోయినట్టు కనిపిస్తుందన్నారు. కాకినాడ తీరంలో భద్రత పేలవంగా ఉందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. భద్రతపై కేంద్రానికి లేఖ రాస్తానన్నారు.. అధికారుల పేర్లను సేకరించాలని అధికారులను ఆదేశించారు.. కాకినాడ పోర్టు స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని.. స్మగ్లింగ్ అనేది కేవలం బియ్యంతో ఆగదంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వంద కిలోల %=ణశ% తీసుకొస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను కాకినాడకు వస్తానంటే రావొద్దని కొందరు మెసేజ్‌లు చేశారని.. మంత్రి చెప్పినా చర్యలు చేపట్టడంలేదంటూ అధికారులపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా ఉన్న తనకే అధికారులు సహకరించడం లేదన్నారు.. ఏపీ గంజాయికి అడ్డాగా మారిందంటూ ఫైర్ అయ్యారు.. రూపాయి పెట్టుబడి లేకుండా రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లి ఆఫ్రికా దేశాల్లో కిలో 70కి అమ్ముతున్నారని పవన్ మండిపడ్డారు. అక్రమ బియ్యాన్ని తరలిస్తోన్న వారిపై చర్యలు తప్పవన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ వల్లే కాకినాడ పోర్టుకు చెడ్డపేరు వచ్చిందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు.

వచ్చే నెలలోనే నా పెళ్లి : కీర్తి సురేష్

గత కొంత కాలంగా జరుగుతున్న పెళ్లి ప్రచారంపై అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ తాజాగా స్పందించారు. ఆ వార్తలను నిజం చేస్తూ.. వచ్చే నెలలో తన బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడనున్నట్లు స్పష్టం చేశారు.కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తి సురేశ్ సందర్శించుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల కీర్తి సురేశ్ మాట్లాడారు. ఈ మేరకు పెళ్లి వార్తలపై స్పష్టతనిచ్చారు. గోవాలో తన పెళ్లి జరగనున్నట్లు ప్రకటించారు. అందుకే స్వామివారి దర్శనానికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఇక రిపోర్ట్స్ ప్రకారం.. డిసెంబర్ 11, 12 తేదీల్లో గ్రాండ్ వెడ్డింగ్ జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు సమాచారం.

గేమ్ ఛేంజర్ నుంచి నాలుగో పాట, ట్రైలర్!

స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనుండగా.. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది శంకర్ టీం. గేమ్‌ఛేంజర్ నుంచి తాజాగా లాంచ్ చేసిన మూడో సాంగ్ నానా హైరానా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ కలర్‌ఫుల్‌గా సాగుతూ విజువల్ ట్రీట్ పక్కా అని చెబుతోంది. మరోవైపు ఇప్పటికే రిలీజ్ చేసిన రా మచ్చ, జరగండి జరగండి సాంగ్‌కు నెట్టింట మంచి స్పందన వస్తోంది. అప్పుడే నాలుగో పాట విడుదలతోపాటు ట్రైలర్ అప్‌డేట్‌కు సంబంధించిన వార్త అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం నాలుగో సింగిల్ డిసెంబర్ రెండోవారంలో రాబోతుంది. జనవరి మొదటివారంలో ట్రైలర్‌ను లాంచ్ చేయబోతున్నారు. నాలుగో పాట రాంచరణ్, అంజలి కాంబినేషన్‌లో వచ్చే మెలోడీ సాంగ్ అని తెలుస్తుండగా.. ఇది ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో రాబోతుందట. అయితే మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

రెడీ ఫర్ సింబా యాక్షన్

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞను గ్రాండ్‌గా లాంచ్ చేస్తున్నాడని తెలిసిందే. అంటూ ఇప్పటికే మోక్షజ్ఞ జీన్స్ అండ్ బ్లాక్ హుడీ వేసుకొని సూపర్ చామింగ్ లుక్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ప్రీ లుక్ షేర్ చేయగా.. మోక్షజ్ఞను ప్రశాంత్ వర్మ ఎలా చూపించబోతున్నాడో హింట్ ఇచ్చేస్తూ.. రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. చాలా రోజుల తర్వాత మరో క్రేజీ లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. థిక్ హెయిర్ గెటప్‌లో మ్యాచింగ్ మీసం, గడ్డంతో సూపర్ కూల్‌గా కనిపిస్తూ యాక్షన్‌కు రెడీ అంటూ చెప్పకనే చెబుతున్నాడు మోక్షజ్ఞ. ఈ స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తూ అభిమానులు, నందమూరి ఫాలోవర్లలో సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో రాబోతున్న ఈ సినిమాలో..డైరెక్టర్ ఇంతకీ మోక్షజ్ఞ కోసం ఎలాంటి సీన్లు రెడీ చేశాడు.. సిల్వర్ స్క్రీన్‌పై ఈ అప్‌కమింగ్ యాక్టర్‌తో ఎలాంటి మ్యాజిక్ చేయబో తున్నాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు సినీ జనాలు. మైథలాజికల్ కాన్సెప్ట్‌తో సినిమా రాబోతుందని వార్తలు వస్తుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నట్టు సమాచారం. ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ త్వరలోనే క్లారిటీ ఇవ్వబోతున్నారట.



ఎలాంటి ఉల్లంఘన జరగలేదు

: నయనతార లాయర్

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార , తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్.. నయన్ దంపతులపై మద్రాసు హైకోర్టులో రెండు రోజుల క్రితం దావా వేశారు. దీనిపై నయన్ తరఫు లాయర్ తాజాగా స్పందించారు. డాక్యుమెంటరీలో ఎలాంటి కాపీరైట్ ఉల్లంఘనా జరగలేదని స్పష్టం చేశారు. డాక్యుమెంటరీలో వినియోగించిన విజువల్స్ సినిమాలోనివి కావని తెలిపారు. అవి బీటీఎస్‌కు సంబంధించినవని స్పష్టం చేశారు. అది వ్యక్తిగత లైబ్రరీలో భాగం అని తెలిపారు. కాబట్టి అది ఉల్లంఘన కిందకు రాదని ఓ ఆంగ్ల మీడియాతో అన్నారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి మద్రాసు హైకోర్టులో తదుపరి విచారణ డిసెంబర్ 2న (సోమవారం) జరగనుంది.

రాజ్‌కుంద్రా ఇళ్లు, కార్యాలయాల్లో ఈడీ దాడులు

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా నివాసాల్లో ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టారు. పోర్న్ వీడియోలు తీసిన కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలిసింది. రాజ్ కుంద్రా నివాసంతోపాటు కార్యాలయాల్లోనూ ఈడీ తనిఖీలు చేపడుతోంది. సన్నిహితుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఔత్సాహిక నటీనటులతో అశ్లీల చిత్రాలు తీయించి.. వాటిని విదేశీ యాప్‌ల్లో అప్‌లోడ్ చేసిన కేసులో రాజ్ కుంద్రాను 2021 జూన్‌లో ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తలిసిందే. ముంబై పోలీసుశాఖకు చెందిన ప్రాపర్టీ సెల్.. పోర్న్ వీడియోలు చేస్తున్న ఓ ముఠాను పట్టుకోగా అప్పట్లో ఈ వ్యవహారం బయటపడింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల కోసం షార్ట్ ఫిల్మ్స్ చేస్తున్నామన్న నెపంతో వాళ్లు పోర్న్ వీడియలు తీస్తున్నట్లు గుర్తించారు. పోర్న్ వీడియోలు షూట్ చేసిన తర్వాత.. వాటిని వీట్రాన్స్‌ఫర్ ద్వారా విదేశాలకు ఆ కామెంట్‌ను పంపిస్తారు. అయితే భారతీయ చట్టాల నుంచి తప్పించుకునేందుకు ఆ అశ్లీల చిత్రాలను అక్కడి యాప్స్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ కేసును విచారిస్తున్న క్రైం బ్రాంచ్ పోలీసులకు ఈ విషయాలు తెలిశాయి.

త్రిష బిజీ బిజీ

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుం దన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్. ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.

పుష్ప-2 నుంచి పీలింగ్స్ సాంగ్

ప్రోమో రిలీజ్

టాలీవుడ్, పాన్ ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాంచైజీ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ మరోసారి టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో వరుస అప్‌డేట్‌లను ఇస్తుంది చిత్రబృందం. ఈ మూవీ నుంచి ఇప్పటికే ట్రైలర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మరో సాంగ్‌ను అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి పీలింగ్స్ అనే పాట ప్రోమోను పుష్ప టీమ్ తాజాగా విడుదల చేసింది. కొచ్చిలో జరిగిన మూవీ ఈవెంట్‌లో అల్లు అర్జున్ ఈ పాట గురించి అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ప్రోమోను వదిలారు. ఈ పాటలోని పల్లవి లిరిక్స్‌కు సంబంధించి అన్ని భాషల్లోనూ మలయాళంలోనే ఉండనున్నాయి. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ ప్రోమోను మీరు చూసేయండి.

పాకిస్థాన్‌లో భారత్ పర్యటించదు

విదేశాంగ శాఖ కీలక ప్రకటన

తటస్థ వేదికల్లో నిర్వహించాలి..ఐసీసీకి బీసీసీఐ సూచన

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం టీమిండియా.. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లదని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ఓవైపు ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఐసీసీ సమావేశం జరుగుతున్న వేళ.. భారత విదేశాంగ శాఖ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే పాకిస్థాన్‌లో పర్యటించలేమని, తమ మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించాలని ఐసీసీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సూచించింది. భద్రతాపరమైన కారణాలతోనే పాక్‌లో పర్యటించలేమని స్పష్టం చేసింది. దాంతో హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీని నిర్వహించేందుకు ఐసీసీ ప్రయత్నాలు చేస్తుండగా.. అందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించడం లేదు.ఈ క్రమంలోనే ఐసీసీ శుక్రవారం కీలక సమావేశం ఏర్పాటు చేసింది. టోర్నీ నిర్వహణపై మరికొద్ది గంటల్లో తుది నిర్ణయం తీసుకోనుంది. ఇంతలోనే పాక్‌కు భారత జట్టును పంపించలేమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. 'ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌లో పర్యటించే విషయంపై ఇప్పటికే బీసీసీఐ తమ ప్రకటనను విడుదల చేసింది. అక్కడ భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే భారత జట్టును పంపించలేమని పేర్కొంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్నాం. కాబట్టి, టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లే అవకాశం లేదు.'అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించవద్దని పీసీబీకి ఆ దేశ ప్రభుత్వం సూచించింది. అవసరమైతే టోర్నీ నుంచి తప్పుకోవాలని కూడా సలహా ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఒకవేళ ఐసీసీ హైబ్రిడ్ మోడల్‌కు పీసీబీ అంగీకరించకపోతే పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం జరగనుంది.

పక్షిలా ఎగిరి.. గ్లెన్ ఫిలిప్స్ క్యాచ్

ఇంగ్లండ్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో గ్లెన్ ఫిలిప్స్ పట్టిన అద్భుతమైన క్యాచ్ క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరుస్తోంది. ఈ క్యాచ్‌ను చూసి అక్కడున్న వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్, ఒంటిచేత్తో డైవింగ్ చేసి క్యాచ్‌ను అందుకోవడం క్రికెట్ చరిత్రలో వన్ ఆఫ్ ది గ్రేట్ క్యాచ్ గా నిలిచిపోవడం ఖాయం. అతడి ఫీల్డింగ్ స్కిల్స్‌ను చూసి నెటిజన్లు 'బెస్ట్ క్యాచ్ ఆఫ్ ది ఇయర్' అని ప్రశంసలతో వెల్లువెత్తుతున్నారు. ఈ సంఘటన 53వ ఓవర్‌లో జరిగింది, ఇంగ్లండ్ బ్యాటర్ ఓలీ పోప్ 98 బంతుల్లో 77 పరుగులు చేస్తుండగా, న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్ టిమ్ సౌథీని బౌలింగ్‌కు రప్పించాడు. పోప్ గాట్ ఫుల్ పిచ్ డెలివరీని కట్ చేయడానికి ప్రయత్నించగా, ఫిలిప్స్ ఒక్కసారిగా ఫ్రేమ్‌లోకి వచ్చి ఒంటిచేత్తో అద్భుతమైన క్యాచ్‌ను అందుకున్నాడు. ఈ క్యాచ్ తో పోప్ ఇన్నింగ్స్‌ను ముగించింది, పోప్ 77 పరుగుల వద్ద అవుటయ్యాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 53వ ఓవర్ అనంతరం పోప్ అవుటైన తరువాత, కెప్టెన్ బెన్ స్టోక్స్ క్రీజ్‌లోకి వచ్చినా, బ్రూక్ 86 పరుగులతో బ్యాటింగ్ కొనసాగించాడు. ఈ సమయంలో ఇంగ్లండ్ స్కోర్ 232/5 గా ఉంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఆటగాళ్లు జాక్ క్రాలే (0), బెన్ డకెట్ (46), జాకబ్ బేతెల్ (10), జో రూట్ (0) వంటి ముఖ్యమైన వికెట్లు నష్టపోయారు. ఇతర వివరాలలో, న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ 348 పరుగులకు ఆలౌటైంది. కేన్ విలియమ్సన్ 93 పరుగులు చేసి సెంచరీని చేజార్చుకున్నాడు. గ్లెన్ ఫిలిప్స్ 58 నాటౌట్ తో హాఫ్ సెంచరీ చేసి తమ జట్టుకు మంచి భాగస్వామ్యం అందించాడు. టామ్ లాథమ్ (47) మరియు రచిన్ రవీంద్ర (34) కూడా మంచి ఇన్నింగ్స్ ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్ సౌథీ, మ్యాట్ హెన్రీ, విలియమ్ ఒరూర్కీ తలో వికెట్ తీశారు. నాథన్ స్మిత్ 2 వికెట్లు తీసాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్, షోయబ్ బషీర్ హన్మంతా 4 వికెట్లు తీశారు, అలాగే అట్కిన్సన్ 2 వికెట్లు సాధించాడు. కాగా ఈ అద్భుతమైన క్యాచ్‌తో గ్లెన్ ఫిలిప్స్ తన కెరీర్లో మరొక ప్రత్యేకమైన క్షణాన్ని సృష్టించాడు. మ్యాచ్ మొత్తం చూస్తే, ఇంగ్లండ్ 53 ఓవర్లలో 232/5 వద్ద ఉన్నది. "ఇది నిజంగా అద్భుతమైన క్యాచ్! ఏ ఫీల్డర్ అయినా దీన్ని సాధించడం చాలా కష్టం. గ్లెన్ ఫిలిప్స్ చేసిన పని నిజంగా అద్భుతం" అంటూ నెటిజన్లు, క్రికెట్ విశ్లేషకులు సైతం ప్రశంసిస్తున్నారు. ఈ క్యాచ్‌కి సంబంధించిన వీడియో సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది. ఇది గ్లెన్ ఫిలిప్స్ కెరీర్లో ఒక మైలురాయిగా నిలిచిపోవడం ఖాయం.

కొనసాగుతోన్న తిలక్ వర్మ జోరు

టీ20 క్రికెట్‌లో టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ జోరు కొనసాగుతోంది. సౌతాఫ్రికా గడ్డపై వరుసగా రెండు శతకాలు నమోదు చేసిన ఈ హైదరాబాద్ బ్యాటర్.. ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. తొలి మ్యాచ్‌లోనే శతకం బాది పొట్టి ఫార్మాట్‌లోనే హ్యాట్రిక్ సెంచరీలు బాదిన తొలి బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్రకెక్కిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో హైదరాబాద్ జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్న తిలక్ వర్మ.. మేఘాలయతో జరిగిన తొలి మ్యాచ్‌లో 151 పరుగులతో చెలరేగాడు. బెంగాల్‌తో జరిగిన తదుపరి మ్యాచ్‌లో 57 పరుగులతో రాణించాడు. రాజస్థాన్‌తో 13 పరుగులే చేసి విఫలమైన తిలక్ వర్మ.. బిహార్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లో అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. సౌతాఫ్రికా గడ్డపై అందుకున్న ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు ప్రత్యర్థి జట్లను హెచ్చరిస్తున్నాడు. తిలక్ వర్మను ముంబై ఇండియన్స్ రూ.8 కోట్లకు రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. బిహార్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లోనూ హైదరాబాద్ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బిహార్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 118 పరుగులు చేసింది. హైదరాబాద్ బౌలర్లలో రవి తేజ(4/26) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. సీవీ మిలింద్, అజయ్ దేవ్ గౌడ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. నితిన్ సాయి యాదవ్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం హైదరాబాద్ 12.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 119 పరుగులు చేసి ఘన విజయాన్నందుకుంది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్(8) విఫలమైనా.. రోహిత్ రాయుడు(33 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 56 నాటౌట్), తిలక్ వర్మ(31 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ టోర్నీలో గ్రూప్-ఏలో ఉన్న హైదరాబాద్.. 4 మ్యాచ్‌లకు రెండు గెలిచి రెండు ఓడి నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

జో రూట్ ఖాతాలో మరో రికార్డు

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఖాతాలో మరో రికార్డు నమోదైంది. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి- స్టీవ్ స్మిత్ రికార్డులను అధిగమించాడు. తన టెస్టు కెరీర్‌లో 150వ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. అయితే కోహ్లి- స్మిత్ ఫ్యాన్స్ మాత్రం ఫుల్ హ్యాపీగా ఉన్నారు. ఎందుకంటే.. ఏ క్రికెటర్ కోరుకోని రికార్డును జో రూట్ అందుకున్నాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక డకౌట్లు సాధించిన ఫ్యాబ్-4 బ్యాటర్‌గా రూట్ చెత్త రికార్డు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు విరాట్ కోహ్లి, ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ పేరిట ఉండేది. వీరిద్దరూ డబ్ల్యూటీసీలో ఏడు సార్లు డకౌటయ్యారు. జోరూట్ ఎనిమిది సార్లు డకౌటై ఈ చెత్త రికార్డు అందుకున్నాడు. ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌పై డబుల్ సెంచరీ సాధించిన తర్వాత జో రూట్ నిలకడగా పరుగులు సాధించలేకపోతున్నాడు. గత అయిదు టెస్టు ఇన్నింగ్స్‌లో 90 పరుగులే చేశాడు. తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో నాలుగు బంతులు ఎదుర్కొని ఖాతా తెరవకముందే పెవిలియన్‌కు చేరాడు. అయితే 150వ టెస్టులో డకౌటైన మూడో బ్యాటర్‌గా జో రూట్ మరో కోరుకోని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. స్టీవ్ వా (2002లో పాకిస్థాన్‌పై), రికీ పాంటింగ్ (2010లో ఇంగ్లండ్‌పై) తమ 150వ టెస్టులో గోల్డెన్ డకౌటయ్యారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. హాగ్లీ ఓవల్ వేదికగా న్యూజిలాండ్ - ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి పర్యాటక జట్టు ఇంగ్లండ్ 74 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 319 పరుగులు చేసింది. యువ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (132 బ్యాటింగ్‌బీ 163 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సర్) అజేయ శతకంతో కదం తొక్కాడు. అతనికి తోడుగా కెప్టెన్ బెన్ స్టోక్స్ (37బీ 76 బంతుల్లో, 4 ఫోర్లు) క్రీజులో ఉన్నాడు. కివీస్ కంటే ఇంగ్లండ్ 29 పరుగుల వెనుకంజలో ఉంది. ఒలీ పోప్ (77బీ 98 బంతుల్లో, 8 ఫోర్లు), బెన్ డకెట్ (46బీ 62 బంతుల్లో, 6 ఫోర్లు) రాణించారు.

టీ20 ప్రపంచకప్ విజేతలకు కనక వర్షం

259 కోట్లు కురిపించిన ఫ్రాంచైజీలు?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో చాలా మంది ఆటగాళ్లు భారీగా డబ్బులు సంపాదించారు. పంత్, అయ్యర్‌లు 25 కోట్లకు పైగా రాగా, వెంకటేష్ అయ్యర్ కూడా 20 కోట్ల రూపాయలకు పైగా రాబట్టగలిగాడు. అయితే, టి20 ప్రపంచకప్ గెలిచిన ఆటగాళ్లు ఐపిఎల్‌లో ఎంత డబ్బు తీసుకుంటున్నారో తెలుసా? టీ20 ప్రపంచకప్‌లో భారత్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ఆటగాళ్లు ఐపీఎల్ 2025లో మొత్తం రూ.259 కోట్లు సంపాదించబోతున్నారు. 2025లో ఆ 15 మంది ఆటగాళ్ల మొత్తం జీతం ఎంత అనేది ఇప్పుడు తెలుసుకుందాం?టీ20 ప్రపంచ కప్ విజేత జట్టులో రిషబ్ పంత్ కూడా ఉన్నాడు. ఈ ఆటగాడిని లక్నో సూపర్ జెయింట్స్ 27 కోట్ల రూపాయల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక మొత్తానికి అమ్ముడుపోయిన ఆటగాడిగా పంత్ నిలిచాడు. పంత్ తర్వాత విరాట్ కోహ్లి రూ. 21 కోట్లు అందుకోబోతున్నాడు. విరాట్ కోహ్లిని అట్టిపెట్టుకుంది. విరాట్ కోహ్లి ఈ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కూడా సారథ్యం వహించవచ్చు. మరి బౌలర్లకు ఎంత డబ్బు అందుతుందో తెలుసా? ప్రతి ఒక్కరూ తమ కష్టానికి తగిన ఫలాన్ని పొందారు. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన బౌలర్లు ఐపీఎల్‌లో కూడా భారీ మొత్తంలో డబ్బు సంపాదిస్తారు. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు రూ.18 కోట్లు, జడేజాలకు రూ.18 కోట్లు లభించనున్నాయి. మహ్మద్ సిరాజ్ రూ.12.25 కోట్లు అందుకోనున్నారు. బ్యాట్స్‌మెన్స్ గురించి మాట్లాడితే, యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌లు కూడా ఒక్కొక్కరు రూ.18 కోట్లు అందుకోబోతున్నారు. అక్షర్ పటేల్‌కు రూ.16.50 కోట్లు, సూర్యకుమార్ యాదవ్‌కు రూ.16.35 కోట్లు. కుల్దీప్ యాదవ్‌కు రూ.13.25 కోట్లు. శివమ్ దూబే 12 కోట్లు అందుకోబోతున్నాడు. కాగా, టీ20 ప్రపంచకప్ గెలిచిన కెప్టెన్ రోహిత్ శర్మకు రూ.16.30 కోట్లు అందనున్నాయి. ఈ విధంగా ఈ మొత్తం రూ.259 కోట్లు అవుతుంది.

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హార్దిక్ విధ్వంసం

దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య విధ్వంసకర బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 29 పరుగుల ఊచకోతను మరువకముందే త్రిపురపై ఆకాశమే హద్దుగా చెలరేగాడు. పర్వేజ్ సుల్తాన్ వేసిన ఓవర్‌లో నాలుగు సిక్సర్లు, ఓ బౌండరీతో 28 పరుగులు పిండుకున్నాడు. బరోడాను మరోసారి విజయతీరాలకు చేర్చాడు. గ్రూప్-బీలో భాగంగా ఇండోర్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో బరోడా ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన బరోడా అన్నింట్లోనూ గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన త్రిపుర నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 109 పరుగులు చేసింది. కెప్టెన్ మన్‌దీప్ (50బీ 40 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్) అర్ధశతకం సాధించాడు. అభిమన్యు సింగ్ (3/19) మూడు, కృనాల్ పాండ్య (2/22) రెండు వికెట్లు తీశారు.అనంతరం ఛేదనలో బరోడా 11.2 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. హార్దిక్ పాండ్య (47బీ 23 బంతుల్లో, 3 ఫోర్లు, 5 సిక్సర్లు), మితేశ్ పటేల్ (37బీ 24 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. మణిశంకర్, సౌరభ్, పర్వేజ్ తలో వికెట్ తీశారు.

సల్మాన్ నిజార్ అద్భుత ఇన్నింగ్స్

కేరళ తరపున ఆడుతున్న సంజూ శాంసన్ దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబైపై తేలిపోయాడు. నవంబర్ 29న హైదరాబాద్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఐపీఎల్ మెగా వేలంలో అమ్ముడుపోకుండా నిలిచిన శార్దూల్ ఠాకూర్ చేతిలో చిక్కి పెవిలియన్ చేరాడు. ఠాకూర్ తొలి ఓవర్‌లోనే శాంసన్‌ను బౌల్డ్ చేశాడు. శాంసన్ తక్కువ పరుగులకే పెవిలియన్ చేరిన తర్వాత.. అతని సొంత జట్టు సల్మాన్ నిజార్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఘన విజయం సాధించింది. అతను కేవలం 49 బంతుల్లో 202 స్ట్రైక్ రేట్‌తో 99 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 8 సిక్సర్లు, 5 ఫోర్లు కొట్టాడు. అతని బలమైన బ్యాటింగ్ కారణంగా కేరళ జట్టు 234 పరుగుల భారీ స్కోరు చేయగలిగింది.ముంబైపై బ్యాట్‌తో విధ్వంసం సృష్టించిన 27 ఏళ్ల సల్మాన్ నీజర్ ఐపీఎల్ మెగా వేలంలో అమ్ముడుపోలేదు.

శ్రేయస్‌ను తీసుకోవాలనుకున్నాం

ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్

ఐపీఎల్ 2025 మెగా వేలంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రికార్డ్ ధరను దక్కించుకున్న విషయం తెలిసిందే. రూ. 27 కోట్ల భారీ ధరకు అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా రిషభ్ పంత్‌ను తిరిగి తీసుకునే ప్రయత్నం ఢిల్లీ క్యాపిటల్స్ చేయగా.. లక్నో అమాంతం అతని ధరను పెంచేసింది. దాంతో ఢిల్లీ క్యాపిటల్స్ వెనుకడుగు వేయాల్సి వచ్చింది. వాస్తవానికి మెగా వేలంలో తాము తీసుకోవాలనుకుంది రిషభ్ పంత్‌ను కాదని, టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేయాలనుకున్నామని ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్ తెలిపారు. కానీ పంజాబ్ కింగ్స్ అతన్ని రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయడంతో వెనకడుగు వేసామని చెప్పాడు. తమ తొలి ప్రాధాన్యత ఆటగాడు చేజారడంతోనే పంత్ కోసం ప్రయత్నించామని వివరించాడు.ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్, రిషభ్ పంత్ ఆలోచనలు వేర్వేరుగా ఉండటంతోనే అతన్ని వేలంలోకి వదిలేసామని కూడా పార్థ్ జిందాల్ స్పష్టం చేశాడు. 'ఫ్రాంచైజీని నడిపించే విషయంలో రిషభ్ పంత్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ భేదాభిప్రాయాలు వచ్చాయి. అతని నాయకత్వం గురించి మేం (సహ యజమాని కిరణ్ గ్రంధి, జిందాల్) ఇచ్చిన ఫీడ్ బ్యాక్‌ను రిషభ్ పంత్ మరోలా అర్థం చేసుకున్నాడు. దాంతో భావోద్వేగపూరితమైన నిర్ణయం తీసుకున్నాడు. రిషభ్ పంత్‌ను జట్టులో కొనసాగించేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నింటినీ చేశాం.

గుడిలో సమాధులా?

ఆలయాల్లో శవాలను పూడ్చిపెడతారా?.. పెట్టరు. గుడి కట్టించిన రాజునైనా.. ప్రధాన పూజారి అయినా.. గుడి ప్రాంగణంలో సమాధులు ఉండనే ఉండవు. అలాంటిది.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా కారంపూడిలో నాగులేటి ఒడ్డున నిర్మించిన పల్నాటి వీరుల గుడిలో ఉండే ఇద్దరు ముస్లింల సమాధులు ఇప్పుడు ప్రధానాంశంగా మారింది. తెలంగాణలోని రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఉన్న వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో దర్గా ఉన్నట్టుగానే.. పల్నాటి వీరుల గుడిలో రెండు సమాధులు కనిపిస్తాయి. అయితే.. ఈ సమాధుల వెనుక రెండు కథలు ప్రచారంలో ఉన్నాయి. అందులో ఏది నిజం? అన్నది తెలియాల్సి ఉంది.

నిజమేనా?

(ఏది నిజం)

ముజావర్లు చెప్పే కథ..

ఔరంగజేబు సైనికులు జాఫర్, ఫరీద్.. వీరు యుద్ధం కోసం బయలుదేరుతూ మార్గమధ్యంలో నాగులేరు (పల్నాటి యుద్ధం జరిగిన ప్రాంతం)కు వచ్చేసరికి రాత్రి అయ్యింది. వీరు ఆహారం కోసం కొన్ని రాళ్లను పొయ్యి రాళ్లుగా పెట్టుకొని వంట చేసుకొని తిని పడుకున్నారు. కలలో శ్రీ చెన్నకేశవ స్వామి కనిపించి నేను రాతి రూపంలో ఉంటే మీరు నన్ను పొయ్యి రాయిగా పెట్టి వంట చేసుకున్నారు అని ఆగ్రహించి వాళ్ల కళ్లు పోగొట్టాడు. అప్పుడు వారు క్షమించాలని కోరితే స్వామి శాంతించి కళ్లు తెప్పించాడు. వారు కృతజ్ఞతగా అక్కడ గుడి కట్టించారు. తర్వాత కాలంలో వారు చనిపోతే వారి మీద ప్రేమతో అక్కడి ప్రజలు వారిని ఆ గుడిలో సమాధి చేశారు. పూజిస్తున్నారు.

(ఏది నిజం)

ప్రాచుర్యంలో ఉన్న ఇంకో కథ..

ఔరంగజేబు సైన్యంలోని ఒక పటాలానికి జాఫర్, ఫరీద్ నాయకత్వం వహించారు. 1687 లో గోల్కొండను జయించిన తర్వాత గుంటూరు మొఘలుల పాలనలోకి వెళ్లింది. ఈ జాఫర్, ఫరీద్ నేటి కజకిస్థాన్ నుంచి వచ్చి ఔరంగజేబ్ సైన్యంలో పనిచేసేవారు. వీళ్లకు విగ్రహారాధన అంటే తీవ్ర వ్యతిరేకమైన భావన. గుళ్లు కూల్చి వాటిని దర్గాలుగా మార్చిన చరిత్ర వీళ్లది. ఆ క్రమంలో వేల సంవత్సరాలనాటి నాగులేరు చెన్నకేశవ ఆలయ సమీపంలోని వీరుల గుడిని ధ్వంసం చేసి మూలవిరాట్టును అపవిత్రం చేశారు. నాటి గుడి సంరక్షకులైన వీర కన్నమదాసు వారసులు మాల సోదరులు తీవ్ర ఆగ్రహావేశాలతో ఊగిపోయారు. చెన్నకేశవుడు మాలల కులదైవం. తమ కులదైవానికి జరిగిన అవమానాన్ని సహించలేక రాత్రికిరాత్రి జాఫర్, ఫరీద్ బసచేసిన గుడారాలను తగులబెట్టి వాళ్ల సైన్యాన్ని చంపేశారు. మూడు రోజులపాటు జాఫర్, ఫరీద్‌తోపాటు వాళ్ల సైన్యాన్ని ఊచకోత కోశారు. విషయం తెలుసుకున్న కొండవీడు పాలకుడు భారీ సైన్యంతో వచ్చి మాలసోదరులపై యుద్ధం చేశాడు. వారంపాటు జరిగిన నాగులేరు యుద్ధంలో మాలసోదరులైన చెన్నమదాసు, కన్నదాసును, ఇతర హిందూ వెలమ, క్షత్రియ, రెడ్డి వీర సోదరులను వధించి నాగులేరులో నెత్తురు పారించి తిరిగి ఆ గుడిని స్వాధీనం చేసుకున్నాడు. కసి తీరక.. జాఫర్, ఫరీద్ శవాలను గుడి నడిబొడ్డున పాతిపెట్టి అక్కడ సమాధులను నిర్మించాడు. ఎవరైనా సరే గుడిలోకి వెళ్లాలంటే ముందుగా ఆ సమాధులకు సలాం చేసి దాటుకొని వెళ్లాలని శాసనం వేయించాడు. అసలు కథను మభ్యపరిచి జాఫర్, ఫరీద్ గుడులు కట్టించారని ప్రచారంలోకి తెప్పించాడు కొండవీడు పాలకుడు. బ్రిటిష్ పాలనలో అక్కడున్న శాసనాన్ని చారిత్రిక ఆనవాళ్లు లేకుండా తొలగించారు. అక్కడి హిందువులే కాదు.. చరిత్రకారులం అని చెప్పుకునే మేధావులు కూడా ముస్లింలు కట్టించిన చెన్నకేశవగుడి అనే అంటారు.



ద్వాదశ జ్యోతిర్లింగాలు

1. సోమనాథుడు – విరవల్ రేవు, ప్రభాస్ పట్టణం, సౌరాష్ట్ర, కథియవార్, గుజరాత్ – దీనిని ప్రభాస క్షేత్రము అంటారు. చంద్రుడే ఈ లింగాన్ని ప్రతిష్ఠించాడని స్థల పురాణం.

2. మల్లికార్జునుడు – శ్రీశైలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – ఇక్కడ కృష్ణానదిని పాతాళగంగగా వర్ణించారు. ఈ క్షేత్రం అష్టాదశ శక్తి పీఠములలో ఒకటి. ఆది శంకరాచార్యుడు శివానందలహరిని ఇక్కడే రాశాడు. ఇక్కడ అమ్మవారు భ్రమరాంబదేవి.

3. మహాకాళుడు – (అవంతి) ఉజ్జయిని, మధ్యప్రదేశ్ – క్షిప్రానది ఒడ్డున ఉంది. ఈ నగరములో 7 సాగర తీర్థాలు, 28 తీర్థాలు, 84 సిద్ధ లింగాలు, 30 శివలింగాలు, అష్టభైరవులు, ఏకాదశరుద్రులు, పందల దేవతా మందిరాలు, జలకుండం ఉన్నాయి.

4. ఓంకారేశ్వరుడు, అమలేశ్వరుడు – మామలేశ్వరం, మధ్యప్రదేశ్ – నర్మద (రేవా) నదీతీరాన వెలసింది. ఇక్కడ ఒకే లింగం రెండు భాగాలుగా ఉండి, రెండు పేర్లతో పూజింపబడుతోంది. అమ్మవారు అన్నపూర్ణ.

5. వైద్యనాథుడు (అమృతేశ్వరుడు) – పర్లి (కాంతిపూర్), దేవోగఢ్, బీహార్ – బ్రహ్మ, వేణు, సరస్వతి నదుల సమీపంలో ఉంది. సహ్యాద్రి కొండల అంచున ఉంది. అమృతమథనానంతరం ధన్వంతరిని, అమృతాన్ని ఈ లింగంలో దాచారనీ, స్పృశించిన భక్తులకు అమృతం దొరుకుతుందని నమ్మకం.

6. భీమశంకరుడు – డాకిని, భువనగిరి జిల్లా, పూణె, మహారాష్ట్ర – చంద్రభాగ (భీమ) నది ఒడ్డున, భీమశంకర పర్వతాలవద్ద – త్రిపురాపుర సంహారానంతరం మహాశివుడు విశ్రాంతి తీసుకొన్న చోటు. అమ్మవారు కమలజాదేవి. శాకిని, ఢాకిని మందిరాలు కూడా ఉన్నాయి. మోక్ష కుండం, జ్ఞాన కుండం ఉన్నాయి.

7. రామేశ్వరుడు – రామేశ్వరము, తమిళనాడు – శ్రీరాముడు పరమశివుని అర్చించిన స్థలం – కాశీ గంగా జలాన్ని రామేశ్వరానికి తెచ్చి అర్చించిన తర్వాత, మళ్లీ రామేశ్వరంలోని ఇసుకను కాశీలో కలుపుట సంప్రదాయం. ఇక్కడ అమ్మవారు పర్వతవర్ధనీ దేవి.

8. నాగేశ్వరుడు (నాగనాథుడు)– (దారుకావనము) ద్వారక వద్ద, మహారాష్ట్ర – ఈ జ్యోతిర్లింగం ద్వారక, ఔధ్ గ్రామ్, ఆల్మోరా (ఉత్తరప్రదేశ్).. 3 చోట్ల ఉన్నట్టు చెప్తారు.

9. విశ్వనాథుడు – వారణాసి(కాశీ), ఉత్తరప్రదేశ్ – వరుణ, అసి నదులు గంగానదిలో కలిసే స్థానం – పరమపావన తీర్థం – ఇక్కడ అమ్మవారు అన్నపూర్ణేశ్వరి.

10. త్రయంబకేశ్వరుడు – నాసిక్, మహారాష్ట్ర – గౌతమీ నది తీరాన – ఇక్కడి లింగం చిన్న గుంటవలె కనిపిస్తుంది, అందులో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ప్రతీకగా మూడు చిన్న (బొటనవేలివంటి) లింగాలు ఉన్నాయి. అమ్మవారు కొల్హాంబిక. గంగాదేవి మందిరం కూడా ఉంది. కుశావర్త తీర్థము, గంగాద్వారా తీర్థము, వరాహ తీర్థము ముఖ్యమైనవి. 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే సింహస్థపర్వము పెద్ద పండుగ.

11. కేదారేశ్వరుడు – హిమాలయాల్లో, గర్ వాల్ జిల్లా, ఉత్తరప్రదేశ్ – మందాకినీ నదీ సమీపంలో– మంచు వల్ల ఈ ఆలయం సంవత్సరానికి 6 నెలలు మాత్రమే దర్శనానికి తెరిచి ఉంటుంది.

12. ఘృష్ణేశ్వరుడు (కుసుమేశ్వరుడు) – వెరుల్ నగర్, ఔరంగాబాద్ ఎల్లోరా గుహల వద్ద, మహారాష్ట్ర

ధర్మ పరిరక్షణే ధ్యేయంగా..
సంస్కృతిని కాపాడే లక్ష్యంగా..
మన ఔన్నత్యాన్ని పెంచేలా..
మన ఔచిత్యాన్ని చాటేలా..
తెలుగు చరిత్రలోనే తొలిసారి..
ధర్మం కోసం అక్షర తపస్సు చేస్తూ..
తెలుగు ప్రజల కోసం వస్తున్నది..

"ఋషి తెలుగు దినపత్రిక"

'కురుక్షేత్రం' అన్న పేరుతో..
సంపాదకీయాన్ని తీసుకొస్తున్నది
ఆసక్తి కలిగిన రచయితలు..
ధర్మ పరిరక్షకులు..
ఈ అక్షర యజ్ఞంలో
పాలుపంచుకోవాలని విజ్ఞప్తి.
కురుక్షేత్రం పేజీ కోసం తమ
వ్యాసాలు పంపి
మరింత మందికి జ్ఞానాన్ని
ప్రసాదించాలని వినతి.

కాపాడుకుందాం
**మన దేశాన్ని!
మన ధర్మాన్ని!!**

ఎవరీ గణపతి?



కోవెల సంతోష్ కుమార్
ప్రముఖ సీనియర్ జర్నలిస్టు

(సేకరణ: దేవ రహస్యం)

(..కొనసాగింపు)

...తొలి పూజలను అందుకునే దేవుడు మహాగణాధిపతి అన్నది అందరికీ తెలిసిన విషయమే. భాద్రపద మాసంలో పూజలను చేస్తాం. దేనికి? సాధారణంగా మనకు ఉగాదితో, అంటే చైత్ర మాసంతో సంవత్సరం మొదలవుతుంది. సంవత్సరం మధ్యలో వినాయక చవితి వస్తుంది. అది కూడా తొలి పూజ వినాయకుడికి చేస్తున్నామంటున్నాం. ఇదెలా సాధ్యం? చైత్రమాసం ప్రారంభమైన తరువాత, శ్రీరామనవమి వస్తుంది.. ఆ తరువాత శ్రావణంలో వరలక్ష్మీ వ్రతం చేసుకుంటాం.. అలాంటప్పుడు గణపతికి చేసేది తొలి పూజ ఎలా అవుతుంది? ఇక్కడే అసలు రహస్యం దాగి ఉంది. భారతదేశం మొదట్నుంచీ మట్టిని నమ్ముకున్నది. 80 పర్సెంట్ ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడ్డ దేశం మనది. వ్యవసాయ సంవత్సరం, అంటే ఖరీఫ్ సీజన్ భాద్రపద మాసంలోనే ప్రారంభం అవుతుంది. ఈ నెల మొదలు కాగానే నాలుగో రోజునే వినాయక చవితి వస్తుంది. ఈ సొసైటీలో మనిషి పూర్తిగా ఆధారపడ్డ ఒకానొక వ్యవస్థను, ఉత్పాదక రంగాన్ని, జీవనాధారాన్ని మహాగణపతి సాధికారికంగా సూచిస్తున్నాడు అది వ్యవసాయం. దానికి ఆయన నిలువెత్తు ప్రతీక. ఆ వ్యవసాయం ప్రారంభించేందుకు ముందు ఎలాంటి విఘ్నాలు రాకుండా ఉండాలని కోరుకుంటూ స్వామికి తొలి పూజలను అందిస్తారు. ఈ పూజ కూడా విశిష్టమైన పద్ధతిలో జరుగుతుంది. పూజ ప్రారంభం నుంచి, చివరి దాకా వ్యవసాయాధారితంగానే జరుగుతుంది. మిగతా ఏ దేవుళ్లకూ లేని ప్రత్యేకత అది. ఎవరికీ అందని ప్రత్యేక భక్తి సేవ అది. గణపతి మన మూలాధారం.. మరి వ్యవసాయానికి ఎలా ఆధారమయ్యాడు? మనం చేసే ప్రతి పనిలోనూ ఏదో ఒక వ్యవసాయ సంబంధ అంశాలు చోటు చేసుకోవటం బాగా గమనిస్తే అర్థమవుతుంది. వినాయక చవితి కూడా అలాంటిదే. సరిగ్గా ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే సమయం. రైతులు నాట్లు వేయటానికి సిద్ధంగా ఉండే సమయం. అందుకే విఘ్నేశ్వరుడిని పూజించి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ నాట్లు వేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. భాద్రపద చవితి వ్యవసాయ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో తొలి దేవరకు వేల మొక్కులు ప్రారంభిస్తారు. గణపతి అక్షరాలా పంటల దేవుడు. ఆయన ఆకారం భూమికి ప్రతీక. గజముఖం జీవశక్తికి గుర్తు. ఆయనకు ఉన్న ఏక దంతం వ్యవసాయంలో నాగలికి గుర్తు. గణపతికి ఉన్న అతి పెద్ద చెవులు పంట చేతికి వచ్చాక తూర్పారబట్టే చేటలకు సింబల్. మహా గణాధిపతికి ఉన్న తోరపు బొజ్జ పండిన వడ్లను పోసేందుకు ఉపయోగించే గాదెకు గుర్తు. అంత భారీకాయానికి చిట్టెలుక వాహనంగా ఉండటమూ వ్యవసాయ సంబంధమే. పంటపొలాల్లో మొక్కలను నాశనం చేసేది ఎలుక. దాన్ని అణచివేయటానికి ప్రతీకే ఎలుకను వాహనంగా చేసుకోవటం, బొజ్జపై పామును బంధించటమూ దీన్ని సూచించటమే. అన్నింటికీ మించి వినాయకుడి వ్రతంలో మొత్తం 21 పత్రాలను ఉంచి పూజిస్తాం. జాజి, మాచీపతి, మారేడు, తులసి, విష్ణుక్రాంత లాంటి పత్రాలను ఇందులో ఉపయోగిస్తాం. ఇవన్నీ పంటపొలాల పరిసర ప్రాంతాల్లో లభించేవే. విచిత్రమేమంటే ఈ పత్రాలన్నీ ఔషధ మొక్కలు. వినాయకుడికి ఉండ్రాళ్లను నైవేద్యంగా పెడతాం.. వీటిని బియ్యంతో చేస్తారు. మన ప్రధాన పంట వరి. వినాయకుణ్ణి పూజించటం అంటే మన కన్నతల్లిని, కన్న భూమిని, అన్నం పెట్టే పొలాన్ని, సేద్యాన్ని, నీటిని పూజించినట్లే.. మన జీవనాధార పనుల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేవాడు కాబట్టే గణపతికి తొలిపూజ. ఆయన తొలి దేవర, గణనాథుడి ఆవిర్భావమే ఒక విశేషం. ఆయన అవతారం వెనుక అనేక అంశాలు వున్నాయి. ఆయన గజముఖం కూడా అలాంటి సింబాలిక్‌గానే భావించాలి. గణపతి ఓంకార స్వరూపం. బృహస్పతి, బ్రహ్మణస్పతి కూడా గణపతియేనని వేదాలు చెప్తున్నాయి. పరతత్వం, గాణాపత్య మార్గంలో గణపతిని పరబ్రహ్మ స్వరూపంగా భావించి పూజిస్తారు. జానపదులు పంటల దేవుడిగా పూజిస్తారు.

...మిగతాది రేపటి సంచికలో

OWNED, PUBLISHED AND PRINTED BY **TIRUMALASHETTY RAMACHANDRA RAO**, PRINTED AT VAIBHAV ART PRINTERS, #11-5-419, RED HILLS, LAKADIKAPOOL, HYDERABAD500004, TELANGANA, PUBLISHED AT 6-1-628/4/7, MARKET ROAD, KHIRATABAD, HYDERABAD-4, TELANGANA EDITOR : **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NUMBER: APTEL/2008/26409, CELL: 9666711515, EMAIL: rhushinews@gmail.com